సూర్య 18వ వసంతంలోకి...
www.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శనివారం | 19 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 176

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ షష్ఠి మ.1.55, మూల ఉ.6.37 వరకు, వర్జ్యం సా.4.37 నుంచి 6.17 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.5.56 నుంచి 7.33 వరకు

## యూఎస్ ఉద్యోగులపై వివక్ష ఆరోపణలు



6లో

- తీవ్రంగా ఖండించిన టీసీఎస్
- టీసీఎస్‌లో వివాదంపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ విచారణ

## లొంగిపోయిన 33 మంది నక్సల్స్



6లో

- సీఆర్పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయిన నక్సలైట్లు
- లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు
- 12 మందిపై రూ.40 లక్షల రివార్డు ఉన్నట్లు వెల్లడి


## నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకారపు



నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ జంట నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని నూకారపు సూర్య ప్రకాశ రావు దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సాహాలతో ఆయన ఈ వేడుకలో పాల్గొన్నారు. రాజకీయ ప్రముఖులు, బంధువులు, చిన్ననాటి స్నేహితులను పేరుపేరునా పలకరించారు.

## మస్క్‌తో మోడీ
# మాటా మంతి

### సాంకేతికత, ఆవిష్కరణల్లో సహకారంపై చర్చ



6లో

- ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోడీ
- ఇటీవలే స్టార్ లింక్‌తో ఒప్పందం కుదుర్చుకున్న భారతీయ టెలికాం దిగ్గజాలు
- భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపైనా మాటలు
- భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు

టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. 'ఇరువురం వివిధ అంశాలపై చర్చించుకున్నట్లు' ఎక్స్ వేదికగా ప్రధాని ట్వీట్ చేశారు. ఈ ఏడాది వాషింగ్టన్‌లో ఎలాన్ మస్క్‌తో చర్చించిన అంశాలు ప్రస్తావించినట్లు వెల్లడించారు. సాంకేతికత, ఆవిష్కరణల్లో సహకారంపై మస్క్‌తో మాట్లాడినట్లు చెప్పారు.

## యుద్ధం ముగించలేకపోతే అమెరికా పట్టించుకోదు



### ఉక్రెయిన్‌కు హెచ్చరికలు

ఉక్రెయిన్ యుద్ధం ముగించడం సాధ్యంకాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చి చెప్పారు. తాజాగా పశ్చిమాసియాకు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో కలిసి ఆయన ఐరోపా, ఉక్రెయిన్ నాయకులతో భేటీ అయ్యారు.

వివరాలు-6లో

## పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు
# రాయలసీమ అనుకూలం

- గత ఐదేళ్లలో ప్రాజెక్టులు పెట్టడానికి వచ్చిన వారిని తరిమేశారు
- సోలార్, విండ్, పీఎస్పీ ప్రాజెక్టులతో యువతకు ఉద్యోగ అవకాశాలు
- పగటి పూటే రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్
- విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్ స్టేషన్ల ఏర్పాటు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమ దేశంలోనే అనుకూల ప్రాంతమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గ పరిధిలో సహచర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సవిత, సత్య కుమార్ లతో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలిపి శుక్రవారం నాడు నాలుగు సబ్ స్టేషన్లను ప్రారంభించిన అనంతరం మూడు సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.



3లో


సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్

- రేపు జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహణపై దిశానిర్దేశం చేసిన మంత్రి
- ఈనెల ఇ-చెక్ అనే థీమ్‌తో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలి
- షాపులు, ఇళ్లలో ఉన్న ఎలక్ట్రానిక్ వేస్ట్‌ను పూర్తిగా సేకరించాలి
- మున్సిపాలిటీల్లో ఉన్న ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఈ కలెక్షన్ సెంటర్లుగా మార్చి మెప్మా మహిళలకు అప్పగించాలి



2లో

స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారా యణ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

## ఆగస్టు నాటికి మారనున్న ఏపీ
# రాజకీయ ముఖచిత్రం

- లోగుట్టు ఎవరికి ఎరుక
- సెప్టెంబర్ లోపే లోకేష్ కు రాష్ట్ర పగ్గాలు
- కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పనున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్
- రాష్ట్ర బీజేపీ లో కీలకం కానున్న సుజనా చౌదరి
- జత కట్టనున్న కాంగ్రెస్ - వైసీపీ
- కొత్త పార్టీ ఏర్పాటు యోచనలో షర్మిలా రెడ్డి
- రాజకీయ పార్టీని బలోపేతం చేయనున్న కృష్ణ మాదిగ



2లో

ఆగస్టు నాటికి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం మారిపోతుంది .ఈ ఆకస్మిక పరిణామాలతో ఏపీలో కొంగొత్త రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. దానిలో భాగంగానే రాష్ట్ర పగ్గాలు నారా లోకేష్ చేతికొచ్చే విధంగా తాజా రాజకీయ చిత్రం దర్శనమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోపాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతారనే ఊహాగానాలు జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఏపీలో ఈ పరిణామాలు లోగుట్టుగా వున్నాయి .

## 16వ ఆర్థిక సంఘం సభ్యులకు వీడ్కోలు



తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన అనంతర శుక్రవారం ఉదయం ఢిల్లీకి తిరుగు పయనమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే, కేకే మిశ్రా, అమృావిత, ఆదిత్య పంత్ తదితర సభ్యులతో కూడిన బృందానికి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు లభించింది.

వివరాలు-2లో

## అంతే ఇంతే!




తీర్థయాత్రకు వెళ్లలేదు, బెట్టింగ్ ఆడాడట!

## సోలార్, ఇండస్ట్రియల్ హబ్‌గా
# ఉమ్మడి అనంతపురం

- మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, రవికుమార్, సత్యకుమార్ యాదవ్
- జగన్‌వి డైవర్షన్ రాజకీయాలు
- అవినీతి బాగోతాలు బయటపడుతుండడంతో వైసీపీలో కలవరం
- అందుకే టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారాలు
- గత పాలనలో అవినీతిని బయటకు తీస్తున్నాం
- దోషులను చట్టం ముందు నిలబెట్టి తీరుతాం : మంత్రుల ఫైర్

ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్య ప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయ లవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశా రన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు.



2లో

## టీడీపీ కార్యాలయానికి
# అర్జీదారులు



2లో

- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన హోమ్‌మంత్రి అనిత
- యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

మరదలు తాము కెనడాకు వెళ్తున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్‌లకు అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కసిరెడ్డి ఓ క్రిమినల్



- విజయసాయిని 3 గంటల పాటు విచారించిన సిట్
- తనను నాలుగు ప్రశ్నలు అడిగారన్న విజయసాయి
- రెండు కంపెనీలకు రుణం ఇప్పించానని వెల్లడి
- లిక్కర్ స్కామ్‌లో బిగ్‌బాస్ ఎవరనేది రాజ్ కసిరెడ్డినే అడగాలన్న విజయసాయి
- ఎంపీ పదవి కావాలని తాను ఎప్పుడూ అడగలేదని వ్యాఖ్య

వివరాలు-2లో



## మున్సిపల్ కమిషనర్లతో మంత్రి నారాయణ టెలికాన్ఫరెన్స్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రేపు జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా మూడో శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంపై మంత్రి నారాయణ మున్సిపల్ కమిషనర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు...ఈ టెలికాన్ఫరెన్స్ కు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్,స్వచ్ఛాంధ్ర ఎండీ అనిల్ కుమార్ రెడ్డి,చైర్మన్ పట్టాభిరామ్ తో పాటు అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు హాజరయ్యారు..కార్యక్రమం నిర్వహణ,చేయాల్సిన ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ దిశానిర్దేశం చేసారు. ఈ ఏడాది జనవరి నుంచి ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమం జరుగుతుంది..ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో పన్నెండు నెలల పాటు క్రమం తప్పకుండా నిర్వహించడం ద్వారా రాష్ట్రఅన్ని వందశాతం స్వచ్ఛతగా మార్చాలనేది సీఎం లక్ష్యం అని మంత్రి నారాయణ చెప్పారు...ఇప్పటికే మూడు నెలలు పూర్తికాగా ఈనెల అంటే 19 వ తేదీ శనివారం ఇ-చెక్ అనే థీమ్ తో కార్యక్రమం నిర్వహించాలని మంత్రి సూచించారు...వరుసగా మూడు నెలల పాటు సీఎం చంద్రబాబు ఏదో ఒక జిల్లా లో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో కేవలం మున్సిపల్ కమిషనర్లు మాత్రమే కాకుండా అన్ని శాఖల అధికారులను,ప్రజలను భాగస్వామ్యం చేయాలని సూచించారు..స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి కార్యక్రమం విజయవంతం అయ్యేలా తీసుకోవల్సిన చర్యలపై మంత్రి నారాయణ అధికారులకు పలు సూచనలు చేసారు. దీనికోసం మున్సిపాల్టీల్లో ప్రత్యేకంగా కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తు న్నా రు..ఇప్పటికే మున్సిపాల్టీల్లో ఉన్న ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఇ-వేస్ట్ కలెక్షన్ సెంట ర్లుగా మార్చనున్నట్లు మంత్రి నారాయణ చెప్పారు. సేకరించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు బాధ్యతలు అప్పగిస్తా మన్నారు. ఇళ్లు,దుకాణాల్లో ఉన్న పాడైపోయిన మొబైల్ ఫోన్లు,టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఇ-వేస్ట్ కలెక్షన్ సెంటర్లలో ఇవ్వడం ద్వారా వారికి తగినంత నగదు కూడా చెల్లిస్తారు.

# ప్రతి నెల 3వ శనివారం ఏపీలో
# స్వచ్ఛ ఆంధ్ర



**● 'స్వచ్ఛ ఆంధ్ర' ఏప్రిల్ నెల థీమ్‌ను వెల్లడించిన సీఎం చంద్రబాబు ● ప్రతి నెల 3వ శనివారం ఏపీలో ● ఒక్కో నెల ఒక్కో థీమ్ ● ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. ప్రతి నెల 3వ శనివారం రోజున రాష్ట్రవ్యాప్తంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అందుకోసం వివిధ థీమ్ లను అనుసరిస్తున్నారు. ఏప్రిల్ నెల థీమ్ ను తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

స్వర్ణాంధ్ర-2047 సంకల్పంలో భాగంగా 'స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమం ప్రతి నెలా 3వ శనివారం నాడు జరుపుకుంటున్నాం.

ప్రతి కార్యక్రమం స్ఫూర్తివంతంగా ఉండేందుకు నెల నెలా ఒక్కో థీమ్ ను ఎంచుకుని నిర్వహిస్తున్నాం. ఈసారి 'ఈ-వ్యర్థాల సేకరణ, వాటిని సురక్షిత పద్ధతుల్లో రీసైకిల్ చేయడం' థీమ్ ను ఎంచుకోవడం జరిగింది. ఎందుకంటే చెత్త నుంచి సంపద సృష్టించడం ద్వారా సర్క్యులర్ ఎకానమీ సాధ్యం అవుతుంది. ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్లు,

ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎన్జీఓలు, కార్పొరేట్ సంస్థలు, విద్యార్థులు, యువత స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నాను. ఎక్కడికక్కడ ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయండి. వీటి నిర్వహణకు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఎస్‌హెచ్‌జి సభ్యులను గుర్తించి.. వారి సేవలను వినియోగించుకోండి. 'రెడ్యూస్, రీయూజ్, రీ సైకిల్ అనేది ఈ - వేస్ట్ కలెక్షన్ సెంటర్ల నినాదం కావాలి. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసి తద్వారా స్వర్ణాంధ్ర సంకల్పాన్ని మరింత ముందుకు వెళ్లే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నాను అని చంద్రబాబు పిలుపునిచ్చారు.


# ఆగస్టు నాటికి మారనున్న ఏపీ రాజకీయ ముఖచిత్రం

**● లోగుట్టు ఎవరికి ఎరుక ● సెప్టెంబర్ లోపే లోకేష్ కు రాష్ట్ర పగ్గాలు ● కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పనున్న చంద్రబాబు ,పవన్ కళ్యాణ్ ● రాష్ట్ర బీజేపీ లో కీలకం కానున్న సుజనా చౌదరి ● జత కట్టనున్న కాంగ్రెస్ - వైసీపీ ● కొత్త పార్టీ ఏర్పాటు యోచనలో షర్మిలా రెడ్డి ● రాజకీయ పార్టీని బలోపేతం చేయనున్న కృష్ణ మాదిగ**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆగస్టు నాటికి ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రం మారిపోతుంది .ఈ ఆకస్మిక పరిణామాలతో ఏపీలో కొంగొత్త రాజకీయ వాతావరణం కనిపిస్తుంది. దానిలో భాగంగానే రాష్ట్ర పగ్గాలు నారా లోకేష్ చేతికొచ్చే విధంగా తాజా రాజకీయ చిత్రం దర్శనమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోపాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పుతారనే ఊహాగానాలు జోరందుకుంటున్నాయి. ప్రస్తుతం ఏపీలో ఈ పరిణామాలు లోగుట్టుగా వున్నాయి .మరో అయిదు నెలల్లో అంటే సెప్టెంబర్ లోపు యువనేత నారా లోకేష్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తారని తెలియవస్తుంది . దీనిపై ఇప్పటికే అవసరమైన కసరత్తు పూర్తయినట్టు బోగట్ట. రాష్ట్ర అవసరాలు , తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు రాజకీయాలు వగైరా అంశాలను పరిగణలోకి తీసుకొని టిడిపి పెద్దలు ఈ నిర్ణయానికి వచ్చినట్టు వినికిడి. దీనిపై కొంతమేర స్వల్ప భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ మేజారిటి అభిప్రాయం పార్టీ నిర్ణయానికి సానుకూలంగా ఉన్నట్టు తెలుస్తోంది .అయినప్పటికీ అన్ని అంశాలపై సూక్ష్మ పరిశీలన జరుగుతున్నట్టుగా పరిస్థితులు కానవస్తున్నాయి . పార్టీలో వ్యక్తమవుతున్న స్వల్ప భిన్నాభిప్రాయాలతో పాటు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని మిళితం చేసి మార్పుకు శ్రీకారం చుట్టాలనే తలంపుతో సిబియన్ , జనసేనాని తమతమదైన శైలి లో వ్యూహరచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో పార్టీకి ఎలాంటి నష్టం లేకుండా కూటమి సంకల్పానికి ఆటంకం లేకుండా లోకేష్ కి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించే యోచనలో వున్నారు. ఇదే గనుక జరిగితే చంద్రబాబు కేంద్ర రాజకీయాల్లో ఇకపై చురుగ్గా చక్రం తిప్పఘ అవకాశాలు ఉన్నాయి. ఆయన రాక కోసం ఎటూఎన్ డి ఏ ఎదురుచూస్తోంది .వచ్చే ఎన్నికల నాటికి దక్షిణాది రాష్ట్రాల్లో మరింత బలం పుచ్చుకోవాలని చూస్తున్న బిజెపి ఆ దిశగా పావులు కదుపుతుంది. దానిలో భాగంగానే సిబిఎన్ కేంద్ర రాజకీయాల్లోకి వస్తే ఆయనకు ఎన్డీఏ పగ్గాలు అప్పగించే అవకాశం లేకపోలేదు .అలాగే జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సేవలను ఎన్డీఏ మరింత మెరుగుపరచుకునే పరిణామాలు చోటుచేసు కుంటున్నాయి. ఆ లెక్కన ఆయనకు కేంద్రం లో ప్రాతినిధ్యం లభించే అవకాశం ఉంది . అందుకోసం పవన్ ను రాజ్యసభకు పంపి కేంద్రమంత్రిని చేసే వ్యూహం ఎన్డీఏ మదిలో వుంది. విజయ సాయిరెడ్డి రాజీనామా చేయడంతో ఆస్థానానికి ప్రస్తుతం ఎన్నిక జరగనుంది . ఆ స్థానాన్ని పవన్ తో భర్తీ చేస్తే ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్య పార్టీలైన టిడిపి జనసేన లకు న్యాయం చేసినట్టేననే అభిప్రాయంలో బిజెపి ఉన్నట్టు తెలుస్తుంది. ఇలా చేయడం వల్ల టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు ఎన్డీఏ కన్వీనర్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు కేంద్రమంత్రి కట్టబెట్టి ఏపీలో ఆ రెండు పార్టీలకు గల ఓటు బ్యాంకును తమకు లాబించే విధంగా బిజెపి వ్యూహ రచన చేస్తున్నట్టు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దానిలో భాగంగానే ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న పురందేశ్వరి పదవీకాలం పూర్తయ్యాక ఆ స్థానాన్ని ఓ జెంటిల్మెన్ తో భర్తీ చేయనున్నారు .అందుకోసం ఆ పార్టీ విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు సుజనా చౌదరి పేరు ను పరిశీలిస్తున్నట్టు తెలుస్తుంది .ఈ మేరకు జులై లేదా ఆగస్టులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా సుజనా చౌదరి పేరు ఖరారు అయ్యే అవకాశం మెండుగా ఉంది. మరో ప్రక్క ఈ మార్పులు జరగడం వల్ల తమకు తమ పార్టీలకు నష్టం ఉండదనే అభిప్రా యంతో టీడీపీ జనసేన అధిష్టానాలతో పాటు బిజెపి ఉన్నట్టు అర్థమవుతుంది. లోకేష్ సీఎం అయితే ప్రస్తుతం ఉన్న క్యాబినెట్ రద్దు అవుతుంది .మళ్లీ కొత్తగా క్యాబినెట్ ఏర్పాటు కావలసి ఉంటుంది. ఆ క్యాబినెట్లో జనసేన నుంచి ఇటీవల ఎమ్మెల్సీ అయిన నాగబాబు కు మంత్రి పదవి ఆటోమేటిక్ గా వస్తుంది. తద్వారా పవన్ కేంద్ర రాజకీయాల్లో ఆయన సోదరులు నాగబాబు రాష్ట్ర రాజకీయాల్లో వెలుగొందడానికి అవకాశం ఉంది. ఇదంతా అనుకున్నది అనుకున్నట్లు జరిగితే పరవాలేదు. ఒకవేళ ఏదైనా సమస్య ఎదురైతే పరిస్థితి ఏమిటనే సందిగ్ధం అంతర్గతంగా ఆయా పార్టీల్లో నెలకొని వుంది. దీనిపై జనసేన బిజెపి కంటే టిడిపిలోనే అంతర్మథనం అధికంగా ఉంది .ఈ పరిణామాల నేపథ్యంలో ఆ పార్టీలో చీలిక వచ్చే అవకాశం ఉందని ఓ వర్గం ఇప్పటికే గెస్ చేస్తుంది. అదే నిజమైతే ఈ అవకాశాన్ని వైసిపి చేజిక్కించు కుంటుందనే అపోహలు ఆ పార్టీలో నిగూఢంగా వున్నాయి. ఇదిలావుంటే రానున్న రోజుల్లో వైసిపి ఇండియా కూటమి తో జతకట్టి కాంగ్రెస్ కు దగ్గరయ్యే పరిస్థితి కనిపిస్తుంది. లేదంటే అంతకుమించి మరో అడుగు ముందుకేసి వైసిపిని కాంగ్రెస్ లో విలీనం చేసినా ఆశ్చర్యపోనక్కర్లేదనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఉంది. ఇటు వైసిపికి అటు కాంగ్రెస్ కు ఇరువురికి ఈ అవసరం అధికంగానే ఉంది. షర్మిలా , జగన్ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టి షర్మిల ను రాజ్యసభ సభ్యురాలుగా చేసి కేంద్రానికి పంపి ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి ఉమ్మడి బాధ్యతలు అప్పగించే విషయంలో ఆ రెండు పార్టీల అధిష్టానాలు ఉన్నాయి .ఇందుకు షర్మిల అంగీకరించకపోతే పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకమైనప్పటికీ ఆ రెండు పార్టీల అవసరాలరీత్యా ఎలయన్స్ లేదా విలీనం జరగక తప్పదని రాజకీయ విశ్లేషకులంటున్నారు. అప్పుడు షర్మిలా రెడ్డి నేతృత్వంలో ఏపీలో మరో కొత్త పార్టీ పుట్టుకొచ్చే అవకాశం లేకపోలేదు . ఆ పార్టీ కి వైసీపీ అధినేత జగనే లక్ష్యం కాగా టిడిపికి మద్దతు పార్టీగా ఉంటుందనే అభిప్రాయము బయటకు వస్తుంది . అంతేకాకుండా ఒకవేళ కాంగ్రెస్ వైసిపి జతకట్టి రాష్ట్రంలో బలపడే పరిస్థితి ఎదురైతే ఆ పరిస్థితిని ఎదుర్కోవడానికి చంద్రబాబు నాయుడు అవసరమైన అన్ని శక్తి యుక్తులను బయటకు తీస్తారు . అప్పుడు ఎన్డీయే కూటమిలో ఇప్పటికే ఉన్న పార్టీలతో పాటు షర్మిలా రెడ్డి పార్టీని వీటితోపాటు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు కృష్ణ మాదిగ పార్టీని తమకు మద్దతుగా మలుచుకునే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తి కావడంతో ఇక రాజ్యాధికారం వైపు దృష్టి కేంద్రీకరించేందుకు కృష్ణ మాదిగ సమాయత్త మవుతున్నారు. ఇకపై తమ రాజకీయ పార్టీని తెలుగు రాష్ట్రాలలో బలోపేతం చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇదంతా సఫలీకృతం అయ్యేందుకు ఎవరికి వారు తమ తమ వ్యూహాలు ప్రతి వ్యూహాల్లో మునిగితేలుతున్నారు.

# సోలార్, ఇండస్ట్రియల్ హబ్‌గా ఉమ్మడి అనంతపురం



**● మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, రవికుమార్, సత్యకుమార్ యాదవ్ ● జగన్‌వి డైవర్షన్ రాజకీయాలు ● అవినీతి బాగోతాలు బయటపడుతుండడంతో వైసీపీలో కలవరం ● అందుకే టీటీడీ గోశాలపై తప్పుడు ప్రచారాలు ● గత పాలనలో అవినీతిని బయటకు తీస్తున్నాం ● దోషులను చట్టం ముందు నిలబెట్టి తీరుతాం : మంత్రుల ఫైర్ ● పార్టీ అంతర్గ సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి అనగాని ● చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్య ప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామితో కలిసి మాట్లాడారు. ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు.

**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : సవిత**

రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు కర్నాటక బోర్డర్ లోఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎ చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈరోజు సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎంచంద్రబాబు నాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించారని, కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, లోకేశ్ తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు. మడకశిరలో సాగవుతున్న ఒక్క పంటను దృష్టిలో పెట్టుకుని, ఒక్క ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపిన విషయాన్నిమంత్రి గుర్తుచేశారు. మరికొన్నిపరిశ్రమలు కూడా తీసుకురాబోతున్నారన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధికంగా అభివృద్ధి జరుగుతున్న నియోజక వర్గం మడకశిర అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .... మంత్రులు, ఎంపీలను కలిసి నిధులు ఎక్కువగా రాబట్టుకుని, నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష కృషిచేస్తూ మడకశిర రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. సూర్య ఘర్ కింద సోలార్ నిధులు ఎక్కువగా తీసుకొస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అని తెలిపారు. మడకశిరలోని ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి**

రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను దృష్టిలోపెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలను తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరుచేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు ఉదయం పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల పక్కన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకోసం టెండర్లు సైతం పిలిచామని మంత్రి తెలిపారు. గడిచిన అయిదేళ్లు సోలార్ ప్లాంట్లు పెట్టేవారిని అప్పటి ప్రభుత్వం తరమేసిందన్నారు. దీనివల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ వెనకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. దేశంలోనే రాయలసీమను సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

**మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంతో 24 గంటలూ సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా కుటీర పరిశ్రమలతో ఎంతో మేలు కలుగుతుందన్నారు. సూర్యఘర్ పథకం వల్ల వినియోగదారుడిగా ఉన్న సామాన్యుడు విద్యుత్ ఉత్పత్తి దారుడిగా అవకాశం కలుగుతుందన్నారు. మిగులు విద్యుత్ ను యూనిట్ రూ.2.09 పైసలకు ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశముందన్నారు. మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ ఏర్పాటుకు ఎక్కువ లీజుతో భూసేకరణ చేయనున్నామన్నారు. దీనివల్ల రైతుల జీవితాల్లో వెలుగురావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు లభించనున్నాయన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు.

తమ అవినీతి బాగోతాలు బయటకొస్తున్నాయని గ్రహించిన ప్రజల దృష్టిని మళ్లించడానికి సున్నితమైన టీటీడీ గోశాలను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు వివేకా హత్య కేసులో 3, 4 ఇంచుల గాయాలున్నా గుండెపోటుతో రాజకీయం చేశారన్నారు. కోడికత్తి ఘటన విషయంలోనూ ఇలాగే డ్రామాలు ఆడారన్నారు. తాజాగా వైసీపీ నాయకుల అవినీతి, మద్యం అమ్మకాల్లో మింగేసిన వేల కోట్ల రూపాయలపై సిట్ ముందుకు విచారణకు రావాల్సి వస్తోందన్నారు.

### టీడీపీ కార్యాలయానికి
## పోటెత్తిన అర్జీదారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళ్తున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ లకు అర్జీ ఇచ్చి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అర్జీలు స్వీకరించిన నేతలు విచారించి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. వైసీపీ పార్టీకి చెందిన పి. రామిరెడ్డి అనే వ్యక్తి పచ్చికాపల్లంగ్రామంలో ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా.. పక్కనే తన తల్లిగారి పేరుమీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందుకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నెల్లూరు జిల్లా బుచ్చి రెడ్డిపాళెం గ్రామానికి చెందిన షేక్ మునీర్ బాషా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గ్రామంలోని ఖాజీనగర్ కాలనీ నందు గల ఉర్దూ ప్రైమరీ స్కూల్ నందు 8వ తరగతి వరకు కలదని ఇందులో 9,10వ తరగతి విద్యార్థులు కూడా చదువుకునేలా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మొర్సుమిల్లి గ్రామానికి చెందిన బోజర్ల వెంకట కోటేశ్వరరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞుప్తి చేస్తూ.. తమ గ్రామంలోని హిందూ స్మశానవాటికను, అలాగే చిన్నచెరువును కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వాటిని కబ్జా నుండి విడిపించాలని కోరాడు. గుంటూరు జిల్లా తెనాలి మండలం సుల్తానాబాద్ గ్రామానికి చెందిన పావులూరి లక్ష్మి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. పూర్వం నుండి వెళ్తున్న దారిగుండా తమ భూమిలోకి వెళ్లకుండా నూతక్ల విష్ణువర్ధన్ రావు అడ్డుకుంటున్నాడని.. దాంతో గత నాలుగు సంవత్సరాలుగా తమ పొలం బీడుగా ఉంచుకోవాల్సి వస్తుందని.. దయ చేసి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. నెల్లూరుకు చెందిన సవేంద్ర బాబు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తాము మెగా(మెయిల్) కంపెనీ తరఫున సబ్ కాంట్రాక్ట్ చేశామని.. దానికి సంబందించిన బిల్లు రూ. 19,37000 ఆరు సంవత్సరాల నుండి ఇవ్వడం లేదని దాంతో అప్పుల పాలై ఇంటి పోషణ కూడా కష్టంగా మారిందని.. దయ చేసి తనకు కంపెనీ నుండి డబ్బులు వచ్చేలా సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఆదినారాయణ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తన పేరుమీద ఉన్న పొలాన్ని పైడమ్మ అనే మహిళ పేరుపైకి మార్చారని.. దాన్ని ఆమె అమ్మి అక్రమ రిజిస్ట్రేష్ చేశారని.. దాన్ని రద్దు చేసి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన పి. లక్ష్మీదేవమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమకు చెందిన భూమిని మరోకరు ఆక్రమించుకొని నాగిరెడ్డి అనే వ్యక్తికి అక్రమంగా అమ్మారని.. దీనిపై విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు.

## కసిరెడ్డి ఓ క్రిమినల్ : విజయసాయి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణం దర్యాప్తును సిట్ వేగవంతం చేసింది. వైసీపీ మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సిట్ ముందు హాజర య్యారు. విజయవాడ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిట్ అధికారుల ఎదుట సాయి రెడ్డి విచారణకు వెళ్లారు. లిక్కర్ కుంభకోణం కేసులో సాక్షిగా వాంగ్మూలం ఇవ్వబోతున్నారు. మరోవైపు లిక్కర్ స్కాంలో కీలక నిందితుడైన రాజ్ కసిరెడ్డి తండ్రి ఉపేందర్ రెడ్డి వరుసగా రెండో రోజు విచారణకు వెళ్లారు. ఆయనతో పాటు రాజ్ సహకుడి తండ్రిని కూడా అధికారులు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా రెండు గంటల సమయంలో సిట్ ముందుకు వచ్చారు మాజీ ఎంపీ. భోజన విరామం అనంతరం సిట్ ముందుకు వస్తానని విజయసాయి ముందుగానే సిట్ అధికారులకు సమాచారం పంపారు. అయితే ఈ మొత్తం వ్యవహారానికి కర్త, కర్మ, క్రియ రాజ్ కసిరెడ్డే అంటూ గతంలో విచారణకు వచ్చిన సందర్భంలో విజయసాయి చెప్పిన విషయం తెలిసిందే. అందులో భాగంగా ఈరోజు విచారణకు రావాల్సిందిగా విజయసాయిరెడ్డికి నోటీసులు ఇచ్చారు సిట్ అధికారులు. అయితే సిట్ అధికారులు ఈరోజు రావాలని మొదట నోటీసులు ఇవ్వగా.. ఏప్రిల్ 17న అంటే నిన్న వస్తానని కబురు పంపారు సాయిరెడ్డి. అయితే కొన్ని కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మరోసారి సమాచారం ఇచ్చారు. ఈరోజు కచ్చితంగా విచారణకు వస్తానని చెప్పిన విజయసాయి.. సరిగ్గా మధ్యాహ్నం 2 గంటలకు సిట్ ముందుకు వచ్చారు.

## జగన్ చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఉన్న అవినీతి కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ ప్రారంభించాయి. ఇటీవలే జగన్ కేసుల విచారణలో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థలైన (సీబీఐ), ఈడీపై అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.. ఈ నేపథ్యంలో తాజాగా జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అటాచ్ చేసింది. దీంతో వైసీపీలో ఆందోళనలు మొదలయ్యాయి. మరోవైపు ఒక్కొక్క కేసును బయటకు తీసి జగన్‌ను రాజకీయాల నుంచి శాశ్వతంగా దూరం చేస్తారా అన్న అనుమానాలు మొదలయ్యాయి. ఇక తాజాగా జరుగుతున్న పరిణామాలపై ప్రత్యేక కథనం. వైఎస్సార్ మరణం తర్వాత రాష్ట్రంలో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో జగన్ ఓదార్పు చేపట్టడం.. దానికి కాంగ్రెస్ అడ్డుచెప్పడం.. అయినా లెక్కచేయకుండా జగన్ కొనసాగించడం వంటి ఘటనలు జరిగియి... ఈ నేపథ్యంలోనే ఆయన అక్రమాస్తులు కూడగట్టుకున్నారనే ఆరోపణలతో సీబీఐ కేసులు నమోదు చేయడంతో 16 నెలల పాటు జగన్, విజయసాయిరెడ్డి జైలు జీవితం గడిపారు.

## 16వ ఆర్థిక సంఘం సభ్యులకు వీడ్కోలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుపతి జిల్లా రెండు రోజుల పర్యటన అనంతర శుక్రవారం ఉదయం ఢిల్లీ కి తిరుగు పయనమైన 16వ ఆర్థిక సంఘం చైర్మన్ డా. అరవింద్ పనగారియా మరియు సభ్యులు అన్నే జార్జ్ మ్యాథ్యూ, డా. మనోజ్ పాండా, రిత్విక్ పాండే, కేకే మిశ్రా, అమృఎత, ఆదిత్య పంత్ తదితర సభ్యులతో కూడిన బృఎందానికి రేణిగుంట విమానాశ్రయం నందు సాదర వీడ్కోలు లభించింది. ఆం.ప్ర రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు పయ్యావుల కేశవ్, ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీమతి ఎన్. మౌర్య, ఆర్డీవో శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి సంబంధిత లైజన్ అధికారులు తదితరులు 16వ ఆర్థిక సంఘం చైర్మన్ అరవింద్ పనగారియ మరియు సభ్యులకు సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ అరవింద్ పనగారియా మరియు సభ్యులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి గారు ప్రిన్సిపాల్ సెక్రటరీ ఫైనాన్స్ పీయూష్ కుమార్, జిల్లా కలెక్టర్ లతో కలిసి ఎంతో ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ నందు తయారు చేయబడిన పెద్ద కలంకారి క్యాన్వాస్ ను అందించారు. అలాగే జిల్లాలోని శ్రీకాళహస్తి కలంకారి క్లస్టర్ వాటి ప్రాశస్త్యాన్ని జిల్లా కలెక్టర్ కమిషన్ కు వివరించారు.

# టీడీపీ సభ్యత్వ నమోదులో పొరపాటు : స్పందించి సరి చేసిన లోకేష్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదులో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన కార్యకర్త చెన్నుకు పొరపాటున లక్ష రూపాయలు కట్ అయ్యాయి. దీనిని గమనించిన కార్యకర్త చెన్ను విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన లోకేష్, చెన్ను ఖాతాకు రూ.99,900 తిరిగి జమ చేయా లని ఆదేశించారు. దీంతో చెన్ను సంతోషం వ్యక్తం చేస్తూ లోకేష్‌కు కృతజ్ఞతలు తెలి పారు. టీడీపీ కార్యకర్తలకు అండగా లోకేష్ ఎల్లప్పుడూ ఉంటారని ఆయన కొనియాడారు.


**టీడీపీ సభ్యత్వ నమోదులో పొరపాటు :** తెలుగు దేశం పార్టీ సభ్యత్వాల నమోదు చేసిన సంగతి తెలిసిందే.. ఏకంగా రూ.కోటికిపైగా సభ్యత్వాలు నమోదయ్యాయి. టీడీపీ సరికొత్తగా రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5లక్షల చొప్పున బీమాను కూడా చేస్తోంది. అయితే సభ్యత్వం తీసుకునే క్రమంలో ఓ తెలుగు దేశం పార్టీ కార్యకర్త సభ్యత్వం తీసుకునే సమయంలో చిన్న పొరపాటు జరిగి.. అకౌంట్ నుంచి డబ్బులు కట్ అయ్యాయి. అయితే ఈ విషయం విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు తెలియడంతో వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారు.ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడికి చెందిన టీడీపీ కార్యకర్త యేద్లూరి చెన్ను.. డిసెంబర్ 6న టీడీపీ సాధారణ సభ్యత్వం కోసం ఆన్‌లైన్ ద్వారా వివరాలు నమోదు చేశారు.. అయితే తెలుగు దేశం పార్టీ సాధారణ సభ్యత్వానికి రూ.100 చెల్లించాల్సి ఉండగా.. పొరపాటున చెన్ను బ్యాంక్ అకౌంట్ నుంచి రూ.1 లక్ష కట్ అయ్యాయి. తెలుగు దేశం ఆఫీస్ సిబ్బంది పొరపాటున.. చెన్ను టీడీపీ శాశ్వత సభ్యత్వం (టీడీపీ శాసనసభ్యత్వం రూ. లక్షగా నిర్ణయించారు) అనుకుని అంత డబ్బు తీసుకున్నారు.

**చంద్రబాబు కుర్చీకే ఎసరు పెట్టిన చిన్నారి.. ! :** ఈ సమస్యగ గురించి టీడీపీ కార్యకర్త చెన్ను జనవరిలో మంత్రి లోకేష్‌ను కలిసి చెప్పారు. పొరపాటున జరిగిందని.. తనకు డబ్బులు తిరిగి ఇప్పించాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి లోకేష్.. టీడీపీకి సంబంధించిన ఫైల్స్‌ను పరిశీలించాలని అక్కడి సిబ్బందికి సూచించారు.. ఆ తర్వాత రూ.100 తీసుకుని.. మిగిలిన రూ.99,900లను తిరిగి టీడీపీ కార్యకర్త చెన్ను బ్యాంక్ అకౌంట్‌కు జమ చేయాలని టీడీపీ ఆఫీస్ సిబ్బందిని ఆదేశించారు. తాజాగా ఎట్టకేలకు ఆ డబ్బులు చెన్ను బ్యాంక్ అకౌంట్‌లో జమ అయ్యాయి. తన డబ్బులు తిరిగి రావడంతో చెన్ను సంతోషం వ్యక్తం చేశారు.. తనకు సాయం చేసిన లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. లోకేశ్ చొరవతో సమస్య పరిష్కారమైందన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నూకారపు



ప్రకాశరావు ఏలూరు, సూర్య బ్యూరో : ఏలూరు జిల్లాలోని నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలో గాదిరాజు గోపాలకృష్ణం రాజు ఫంక్షన్ హాల్లో శుక్రవారం రాత్రి 8.41 నిమిషాలకు నూకారపు వెంకట రాము, కనక మహాలక్ష్మి ల ఏకైక కుమార్తె నాగ సత్య శిరీష, రాజమండ్రికి చెందిన ఆదిరెడ్డి శ్రీనివాసరావు, లక్ష్మీ చంద్ర కిరణ్ ల ఏకైక కుమారుడు వెంకట సాయి మురళీకృష్ణల వివాహ వేడుకకు సూర్య దినపత్రిక అధినేత నూకారపు సూర్య ప్రకాశ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ జంట నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని నూకారపు సూర్య ప్రకాశ రావు దీవించి శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సాహాలతో ఆయన ఈ వేడుకలో పాల్గొన్నారు. రాజకీయ ప్రముఖులు, బంధువులు, చిన్ననాటి స్నేహితులను పేరుపేరునా పలకరించారు. వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ, గత స్మృతులను ఆయన గుర్తు చేస్తూ చిన్నపిల్లల నుండి





వృద్ధుల వరకు అందరిని ఆలింగనం చేసుకుంటూ నూకారపు సూర్యప్రకాశరావు అక్కడ వ్యవహరించిన తీరును అందరూ ఆశ్చర్యపోయారు. మాస్టారు ఇంకా ఉద్యోగం చేస్తున్నారా? కాగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు ఎస్‌టివిఎన్ స్కూల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తన సోదరుడు వరుస అయినా బొడ్డు సత్యనారాయణ ఇంకా ఉద్యోగం చేస్తున్నారా? అని అడిగి, ఆయన యోగ క్షేమాలు నూకారపు సూర్యప్రకాశరావు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నూకారపు సోదరులు నాగమల్లేశ్వరరావు, పాపారావు, మాజీ శాసనసభ్యులు వుప్పాల వాసు బాబు, చెన్న జనార్ధన్ రావు, బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు శరణాల మాలతీ రాణి, తాడేపల్లిగూడెం సూర్య ప్రతినిధి పెనుగొండ శ్రీనివాసరావు, తదితర అనేక మంది ప్రముఖులు హాజరయ్యారు.

# పాస్టర్లకు గౌరవ వేతనం

● రూ.5 వేల అందజేత ● 2024, మే నుంచి నవంబర్ వరకు రూ.30 కోట్లు విడుదల

● ఒక్కో పాస్టర్ కు రూ.35 వేలు లభించనున్నాయి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే ను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాస్టర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు అధికారులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్కు రూ. 35 వేల చొప్పున లబ్ధి చేకూరనుంది.

## పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు

# రాయలసీమ అనుకూలం

● గత ఐదేళ్లలో ప్రాజెక్టులు పెట్టడానికి వచ్చిన వారిని తరిమేశారు ● సోలార్, విండ్, పీఎస్పీ ప్రాజెక్టులతో యువతకు ఉద్యోగ అవకాశాలు ● పగటి పూటే రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ ● విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్ స్టేషన్ల ఏర్పాటు ● ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



మడకశిర :పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయలసీమ దేశంలోనే అనుకూల ప్రాంతమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా మడకశిర నియోజకవర్గ పరిధిలో సహచర మంత్రులు అనగాని సత్య ప్రసాద్, సవిత, సత్య కుమార్ లతో పాటు స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజుతో కలిపి శుక్రవారం నాడు నాలుగు సబ్ స్టేషన్లను ప్రారంభించిన అనంతరం మూడు సబ్ స్టేషన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడుతూ... రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా మడకశిర వంటి ప్రాంతాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సబ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గత ఐదేళ్లలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు పెట్టడానికి వచ్చిన పెట్టుబడి దారులను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. అటువంటి చర్యలతో రాష్ట్రం తీవ్రంగా నష్ట పోయిందని, ఆంధ్రప్రదేశ్ రెనెవబుల్ ఎనర్జీలో వెనుకబడి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నవయుగ వంటి సంస్థలతో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుపై సర్వే చేయించి, రాయలసీమ ప్రాంతంలో ప్రాజెక్టుల ఏర్పాటుకు మంత్రి వర్గ సమావేశంలోనూ సానుకూలంగా చర్చించినట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు.

**యువతకు అవకాశాలు... అన్నదాతకు పగటి పూట 9 గంటల విద్యుత్**

రాయలసీమ ప్రాంతంలో త్వరలోనే సోలార్, విండ్, పీఎస్పీ వంటి పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుల వలన చుట్టు పక్కల ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు రాయలసీమ ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సీఎం చంద్రబాబు దార్శినికతతో రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ రెనెవబుల్ ఎనర్జీ రాష్ట్రంగా అవతరిస్తుందని మంత్రి గొట్టిపాటి చెప్పారు. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త సహకారంతో.. సీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ప్రతి నియోకజవర్గంలోనూ 10,000 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రధాని మోడీ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకంగా 20 లక్షల పీఎం సూర్య ఘర్ కనెక్షన్ల మంజూరుకు అనుమతులు ఇచ్చారని ఆయన వెల్లడించారు. పీఎం సూర్య ఘర్ తో ప్రతి ఇల్లూ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అవుతుందన్నారు. అదే విధంగా అన్నదాత కరెంటు కష్టాలు తీర్చేందుకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ పథకం ద్వారా సబ్ స్టేషన్లు ఉన్న ప్రాంతా ల్లోనే సోలార్ ప్లాంట్లను పెట్టి పగటి పూటే రైతులకు 9 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ పూర్తయిందన్నారు. దశల వారీగా రాబోయే ఐదేళ్ల కాల వ్యవధిలో వీటన్నింటినీ పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు. అదే విధంగా మడకశిర ఎమ్మెల్యే రాజు తన దృష్టికి తీసుకు వచ్చిన స్థానిక నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాఖాపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు.

# గొప్ప మనసు చాటుకున్న పవన్ కల్యాణ్

● 345 మంది గిరిజనులకు పాదరక్షలు

● ఇంటింటికి వెళ్లి అందచేత



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సహాయ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. అల్లూరి జిల్లా ప్రజలకు అండగా నిలిచారు. కొద్ది రోజుల క్రితం పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులకు చెప్పులు లేని విషయాన్ని గుర్తించారు. ఈ మేరకు వారికి చెప్పులు పంపించి తన గొప్ప మనస్సును పవన్ కల్యాణ్ చాటుకున్నారు. అల్లూరి జిల్లాలో ఎక్కువగా గిరిజనులు ఉండే గ్రామం పెదపాడు. ఈ గ్రామంలో ఎంతో మంది గిరిజనులు నివసిస్తున్నారు. వారికి కనీసం పాదరక్షలు కూడా లేకుండా నడుస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించారు. పవన్‌ను చూడటానికి ఆ గ్రామంలోని పాంగి మిత్తు అనే వృద్ధురాలు వచ్చింది. ఆమెకు కనీసం చెప్పులు లేకుండా తనను చూడటం కోసం రావడాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు. వెంటనే పక్కనున్న ఉపాధి హామీ సిబ్బంది గురించి ఈ విషయంపై ఆరా తీశారు. ఈ నెల 7వ తేదీన అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా అడవి తల్లిబాట అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ప్రాంతానికి చెందిన పాంగి మిత్తు అనే వృద్ధురాలు పవన్‌ను చూడటానికి వచ్చింది. అయితే ఆమె చెప్పులు లేకుండా ఉండటాన్ని చూసిన పవన్ కల్యాణ్ చలించిపోయారు. వెంటనే అక్కడున్న ఉపాధి హామీ సిబ్బందితో ఈ విషయం గురించి పవన్ కల్యాణ్ మాట్లాడారు. గిరిజనులకు వెంటనే చెప్పులను తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం వారితో మాట్లాడాలని పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బందిని పవన్ కల్యాణ్ ఆ ఊరికి పంపించారు. గిరిజనులకు కావాల్సిన చెప్పుల సైజులు, ఎంతమందికి చెప్పులు లేవనే వివరాలను కార్యాలయ సిబ్బంది సేకరించింది. అనంతరం 345 మంది గిరిజనులకు ఇంటింటికీ వెళ్లి పాదరక్షలను పవన్ కల్యాణ్ కార్యాలయ సిబ్బంది, స్థానిక సర్పంచ్ వెంకటరావు అందజేశారు. ఇవిధంగా పవన్ కల్యాణ్ గొప్ప మనస్సు చాటుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమపట్ల స్పందించిన తీరుపై గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

# ఏపీకి రూ. 3.73 లక్షల కోట్లు విడుదల చేయాలి

## ఫైనాన్స్ కమిషన్‌కు విన్నవించిన ఏపీ ప్రభుత్వం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్యప్రధాన ప్రతినిధి : రానున్న ఐదేళ్ల కాలంలో రాష్ట్రాభివృద్ధి కోసం 3.73 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని కేంద్ర ఆర్థిక సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఆర్థిక సంఘానికి అందచేసిన నివేదికలో ఈ విజ్ఞప్తికి సంబంధించిన వివరాలను పొందుపరిచింది. వీటి ప్రకారం నదుల అనుసంధానానికి రూ.80,112 కోట్లు కావాలని కోరారు. గ్రామీణ స్థానిక సంస్థలకు 62,516 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు 31,198 కోట్లు కేటాయించాలని కోరడం విశేషం. ఇక లాజిస్టిక్స్ రంగంలో పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టులు, రహదారుల నిర్మాణానికి, పర్యాటకం, సాంకేతిక రంగం, విద్య, గ్రోత్ హబ్స్ వంటి వాటికి కూడా భారీగానే నిధులు కేటాయించేలా సిఫార్సులు చేయాలని కోరారు. ఇక రాజధాని నిర్మాణానికి రూ.47 వేల కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు . ప్రకృతి వైపరీత్యాల నివారణకు మరో రూ. 16,181 కోట్లు కేటాయింపులు ఉండాలని కోరారు. ఇంత భారీగా నిధులు కోరినప్పటికీ ఆర్థిక సంఘం ఏ మేరకు సిఫార్సు చేస్తుందన్న దానిపై అధికారుల్లోనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# లంచావతారం..!

● ప్రతి శాఖలో అవినీతి కంపు ● ఫిర్యాదు చేస్తేనే ఏసీబీ దాడులు ● కాసులిస్తే నే పనులు ● మీరు మారరా?



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తేనే ఏసీబీ అధికారులు దాడి చేసే పరిస్థితికి వచ్చారు. అనేక ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు పెద్ద ఎత్తున లంచాలకు పాల్పడుతూ ఆ శాఖ ప్రతిష్టకు తీరని మచ్చ తెస్తున్నారు .ఎక్కడైనా ఏసీబీ అధికారుల వలకు చిక్కితే శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారు. దీనికి కారణం చట్టంలో ఉన్న లోపాలే. ఒక అధికారి ఎన్నిసార్లు ఏసీబీకి చిక్కనా ఆ ఉచ్చు నుంచి బయట పడ్డాక మళ్లీ అదే శాఖ లో పదోన్నతులు పొంది దర్జాగా కొనసాగుతున్నారు. దీంతో అవినీతి నిరోధక శాఖ పై ప్రజలకు నమ్మకం సన్నగిల్లుతోంది. గత పదేళ్ల నుంచి పరిశీలిస్తే ఏసీబీకి చిక్కిన ఎంత మంది అధికారులకు, సిబ్బందికి శిక్షణ పడ్డాయో వారికే తెలియాలి. ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ సిబ్బంది కేసు నుంచి బయటపడడానికి బాధితులతో సాక్షులతో, రాజీ పడుతున్నారు. దీనికి కొంతమంది ఉన్నతాధికారులు సహకరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కార్యాలయాల్లో పట్టాదారు పాసు పుస్తకాల కోసం కాళ్ల చెప్పులు అరిగేలా తిరుగుతున్న రైతులు ఎంతో మంది ఉన్నారు. పైసలిస్తేనే పాస్ పుస్తకం ఇస్తామంటూ విఆర్ఓ మొదలు రెవెన్యూ అధికారి వరకు బేరాలు పెట్టి లంచాల కోసం చేతులు చాస్తున్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. రైతులు ఫిర్యాదు చేసినా వారికి రెవెన్యూ కార్యాలయాల్లో కాకుండా వీఆర్వోలు అడ్డుపడుతున్నారు. జిల్లాలో వందలాదిమంది పాసుపుస్తకాల కు దరఖాస్తు చేసుకుని వాటి కోసం ఎదురు డబ్బులు ఇస్తే పాస్ పుస్తకం ఇస్తున్నారు లేదంటే రోజుల తరబడి వీఆర్వోలు, సిబ్బంది, రెవెన్యూ కార్యాలయం అధికారులు తమ చుట్టూ రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల్లో పని చేస్తున్న సిబ్బంది తనిఖీ చేస్తే జువా వ్యాప్తంగా అనేక పాస్ పుస్తకాలు బయటపడతాయని కొంతమంది రైతు సంఘం నాయకులు చెబుతున్నారు.. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా తమకు పాసు పుస్తకాలు ఇవ్వడం లేదని, మ్యూటేషన్ జరగడం లేదని రైతులు ఏసీబీ అధికారులకు గతంలోఫిర్యాదు చేసిన దాఖలాలు ఉన్నాయి. ఇటీవల జిల్లాలోని చేబ్రోలు, గుంటూరు, తెనాలి, నరసరావుపేట, పొన్నూరు, మంగళగిరి తో పాటు ఉమ్మడి జిల్లాలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి ఎక్కువగా జరుగుతోందని, డాక్యుమెంటు రైటర్లు అధికారులకు ముడుపులు ముట్టచెప్పున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయి. ఏసీబీ అధికారులు దాడులు చేయాల్సిన అవసరం ఉంది.

**ఇదిలా ఉండగా :** ప్రజలు ఫిర్యాదు చేస్తేనే ఏసీబీ దాడులు చేస్తుందని, లేకపోతే అంతా సవ్యంగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు భావిస్తున్నారని అనుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లినపుడు అధికారుల తీరుతో విసుగు చెందిన వారు ఫిర్యాదు చేస్తేనే ఏసీబీలో కదలిక వస్తోం ది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న చిన్నాచితక సిబ్బందిపై ఏసీబీ దాడులు జరుగుతున్నాయి పెద్ద చేపల పై వల వేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి ప్రజలు ఎవరైనా అవినీతిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేస్తేనే తప్ప సొంతగా దాడులు చేసిన సందర్భాలు లేవు. ఒకవేళ ఎవరైనా అవినీతి పై ఫిర్యాదు చేస్తే తే గోప్యంగా ఉంచాల్సిన ఏసీబీ కార్యాలయ సిబ్బంది ముందుగానే లీకులు ఇస్తున్నారని పలువురు చెబుతున్నారు.. అలాగని జిల్లాలో అవినీతి ఏమైనా తగ్గిందా? అంటే అదీ లేదు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎంత తీవ్రంగా ఉన్నదో ఫిర్యాదులే చెబు తున్నాయి.

**దాడులు చేస్తేనే.. :** మండలానికో ఏసీబీ పోలీసు స్టేషన్ ఏర్పాటు చేస్తామని, ఫిర్యాదులకు దిశ యాప్ అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇటీవల ప్రకటించింది. అవినీతి అంతం చేస్తామంటూ బీరాలు పలుకుతోంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ మూడేళ్లలో అవినీతి గుర్తుకు వచ్చింది. అవినీతి లేని పాలన అందిస్తామని ప్రకటించారు. అవినీతిని నిర్మూలిస్తే అంతకంటే ఏం కావాలి? కానీ ఏసీబీకి అవినీతిపరుల చిట్టా తెలియదా? ఏ ఏ శాఖల్లో ఏ అధికారులు లంచాలు దిగమింగుతున్నారో సమాచారం లేదా? అసలు ఆ శాఖలపై నిఘా ఉందా? లంచాలు తీసుకునే వారికి భయం కలిగేలా ఏమైనా చేస్తున్నారా? అంటే సమాధానం లేదు. ఏసీబీ అధికారులు మాత్రం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ఫిర్యాదు చేయడానికి నంబరు కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని, ఎవరైనా ఫిర్యాదులు చేస్తే వెంటనే దాడులు చేస్తున్నామని చెబుతున్నారు. ఇంత చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తే తప్ప పట్టించుకోకపోతే ఏం లాభం అనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**పని జరగాలంటే...,. :** అటు ఉమ్మడి జిల్లాలో గానీ, కొత్తగా ఏర్పడిన జిల్లాలో గానీ ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా చేతి చమురు వదలకుండా పని జరగడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరికి ముట్ట జెప్పాల్సింది వారికి ఇవ్వకపోతే పని కావడం లేదని అంటున్నారు. ముఖ్యంగా రెవెన్యూ శాఖలో ఈ తీరు ఎక్కువ. చిన్న పని దగ్గరి నుంచి పట్టాదారు పాసు పుస్తకాల వరకు ప్రతి దానికి ఓ రేటు. అది ఇవ్వకపోతే సంవత్సరాలు గడిచినా పని జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. కింది నుంచి పై దాకా ప్రతి ఒక్కరి చేయి తడపాల్సిందే. వ్యవసాయ భూముల పాసు పుస్తకాలకు ఎకరానికి ఇంత అని లెక్కగట్టి తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో కొన్ని చోట్ల ఏసీబీ అధికారులు దాడులు చేసినవుడు పల్నాడు ప్రాంతంలో అనేక తహసీల్దార్ కార్యాలయంలో పంపిణీ కాని పాసు పుస్తకాలను గుర్తించినట్లు అప్పట్లో. సమాచారం దీనిని బట్టి ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బులు ఇస్తేనే పాసు పుస్తకాలు ఇస్తున్నారని, డబ్బు ఇచ్చుకోలేని వారి పాసు పుస్తకాలు కార్యాలయాల్లో మగ్గిపోతున్నాయనే విమర్శలు ఉన్నాయి. పాఠశాల పిల్లలకు అవసరమయ్యే సర్టిఫికెట్లు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫి కెట్లు.. ఇలా అన్నింటికీ కొంత మంది మండల రెవెన్యూ అధికారులు ధర ఇంత అని నిర్ణయించి లంచం తీసుకుం టున్నారన్న ఆరోపణలు ఎక్కువ గా వినిపిస్తున్నాయి.

**పర్సంటేజీ ప్రకారం.. :** ఇక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతికి అంతే లేదు. ఏదైనా అస్తికి సంబంధించిన క్రయ విక్రయాల రిజిస్ట్రేషన్ చేస్తే దానికి విలువలో ఇంత శాతం అంటూ తీసుకుంటారనే ఆరోపణలు ఉన్నాయి. రూ. పది లక్షల విలువ చేసే భూమి కొంటే కనీసం పదివేల రూపాయల సమర్పించుకోవాల్సిందే! ఈ వ్యవహారం డాక్యుమెంటు రైటర్ల చేతుల మీదుగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. వినియోగదారుల నుంచి వీరు తీసుకుని రిజిస్ట్రేషన్ కార్యాలయ సిబ్బంది అందజేస్తారు. దానిని సిబ్బంది అంతా పంచుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారం చూసుకు నేందుకు రిజిస్ట్రేషన్ సిబ్బంది ప్రత్యేకంగా ఓ మనిషిని నియమిం చుకుంటు న్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. జిల్లాలో కొంతమంది సబ్ రిజిస్ట్రార్ల తీరును గమనించి ఆ శాఖ ఉన్నతాధికారులు సంవత్సర కాలంలో పలువురిని బదిలీ కూడా చేశారంటే ఈ శాఖలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ లు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లోని రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లేం దుకు అనేకమంది రిజిస్ట్రార్లు పోటీ పడుతు న్నారు. ఇందుకోసం ఉన్నతాధికారులకు పెద్ద ఎత్తున లంచాలు బుట్ట చెబుతున్నారు.

**సామాన్యుడికి వణుకే.. :** న్యాయం కోసం పోలీసు స్టేషన్ మెట్లు ఎక్కితే రక్షణ అటుంచి పోలీసుల తీరుతో సామాన్యులు వణికిపోతున్నారు. తమకు న్యాయం జరగడం లేదని పలువురు బాధితులు స్పందన కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయిస్తున్న దాఖలాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. పలువురు బాధితులు చుట్టూ తిరిగి పనులు కాకపోవడంతో తరచూ అక్కడక్కడ ఆత్మహత్యాయత్నం చేస్తున్నారంటే పోలీసులు సామాన్యుల పట్ల ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో తెలుస్తోంది. ఫిర్యాదును స్వీకరించేందుకు కూడా లంచాలు అడుగుతున్నారని జిల్లాలో ఆరోపణలు వినిపి స్తున్నాయి. ఫిర్యాదు నమోదు చేయకుండా ఉండేందుకు కూడా అరోప ణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్థాయిని బట్టి లంచం వసూలు చేస్తు న్నారనే విమర్శలు ఉన్నాయి.

**ప్రతి శాఖలో ఇదే తీరు.. :** అవినీతి ఏ ఒక్క శాఖకో పరిమితమైందనుకుంటే పొరబాటే. ఆదాయం ఎక్కువ ఉన్న ప్రతి శాఖలో డబ్బులు దండుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. జనావాసాలు పెరుగుతుండటంతో ప్రతి చోట లే అవుట్లు వెలుస్తున్నాయి. వీటి అనుమతి పనులను ప్లానింగ్ విభాగం చూస్తుంది. లే అవుట్ విస్తీర్ణం చూసి, ఎకరాల చొప్పున ఇంత అని తీసుకుంటారు. పొలాలను సర్వే చేసే సర్వేయర్లది మరో లెక్క. డబ్బులను బట్టి సరిహద్దులు మారిపోతుంటాయి. జిల్లాలో మునుపెన్నడూ లేని విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతోంది. పంచాయతీ కార్యదర్శి నుంచి భూమి కన్వర్షన్ చేసే రెవెన్యూ అధికారుల వరకూ పెద్ద ఎత్తున లంచాలు గుంజుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అక్రమంగా ప్లాట్లు వేసిన వారి పై చర్యలు లేవు. ఆరోపణలు వచ్చిన చోట తనిఖీలు కూడా లేవు. జిల్లా నలుమూలల అక్రమ ప్లాట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్ననాయి.

కొత్తగా ఏర్పడిన బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కూడా ప్రస్తుతం రియల్ ఎస్టేట్ వ్యాపారం కొంతమంది బ్రోకర్లు రాజకీయ నాయకుల కనుసన్నల్లో పనిచేస్తూ తూ అక్రమ పద్ధతిలో రియల్ వ్యాపారానికి ద్వారాలు తీస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇక రవాణా శాఖలో దళారులు లేకుండా పని జరగడం దాదాపు అసాధ్యమే! ఇవన్నీ అందరికీ తెలిసి జరుగుతున్న వ్యవహారాలే! ఇలాంటి అధికారులపై ఏసీబీ కొరడా ఝుళిపించాలని ప్రజానీకం కోరుతోంది. ఎక్కువ లంచాలు గుంజుతున్న ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి ఏసీబీ అధికారులు తనిఖీలు చేయాలి. అంతేకాకుండా అధికారుల ఆస్తిపాస్తులు పై కూడా సుమోటోగా స్వీకరించి దాడులు చేసి అవినీతిని కట్టడి చేయాల్సిన అవసరం ఉంది.

**ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్**
(గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్‌గా పిలిచేవారు)
**రిజిస్టర్డ్ ఆఫీసు**: ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్, బృందావన్ బిల్డింగ్, ప్లాట్ నం. 177, కలీనా, సి.ఎస్.టి రోడ్డు, మెర్సిడెస్ షోరూమ్ దగ్గర, సాంతాక్రూజ్ (ఈస్ట్), ముంబయి – 400 098.
**సిఐఎన్ నం**: L67120MH2008PLC181833
**బ్రాంచ్ ఆఫీస్**: విజయవాడ

L&T Finance

**స్వాధీన నోటీసు**
**[నిబంధన-8 (1)]**

దీనిలో ఈ కింద సంతకం చేసిన వ్యక్తి ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఎల్&టి ఫైనాన్స్ హోల్డింగ్స్ లిమిటెడ్) యొక్క అధీకృత అధికారిగా ఆర్థిక ఆస్తుల సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టం, 2002 అమలు కింద, మరియు సెక్యూరిటి ఇంటరెస్ట్ (అమలు) నిబంధనలు, 2002తో కలిపి చదవవలసిన (నిబంధన 3)తో పాటు సదరు చట్టంలోని సెక్షన్ 13 (2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుని, ఈ కింద జతచేసిన డిమాండు నోటీసులో పేర్కొన్న సొమ్మును డిమాండ్ నోటీసు అందిన తేదీ నుంచి 60 రోజుల లోపు, సదరు నోటీసు తేదీ నుంచి వాస్తవంగా తిరిగి చెల్లించే తేదీ వరకు అయ్యే తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో పాటు తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేశారు. ఈ మొత్తాన్ని తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లు విఫలమైనందున, సదరు నిబంధనల్లోని నిబంధన 8తో కలిపి చదవవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ ఈ నోటీసులో ఈ కింద పేర్కొన్న ఆస్తిని ఈ కింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్లకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేస్తూ ఈ ప్రకటన జారీచేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునేందుకు, లభిస్తున్న సమయానికి సంబంధించి, సర్ఫేయిసి చట్టంలోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (8)లోని నిబంధనలను చదవవలసిందిగా రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ గ్యారంటార్లను కోరుతున్నాము.

| రుణ ఖాతా నంబరు | రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు మరియు గ్యారంటార్ల పేరు | తనఖాపెట్టిన ఆస్తుల వర్ణన | డిమాండు నోటీసు | | స్వాధీనం చేసుకున్న తేదీ మరియు రకం |
|---|---|---|---|---|---|
| | | | తేదీ | చెల్లించవలసిన మొత్తం (₹) | |
| H165681 30621110 815 H165681 30621110 815L | 1.సుమంత్ కుమార్ కలబందలపాటి<br>2. మెస్సర్స్ కెఎస్‌కె సేటలైట్ (దాని యజమాని సుమంత్ కుమార్ కె. ద్వారా) | స్థిరాస్తి వర్ణన<br>డోర్ నం.7-695 కలిగి ఉన్న ఇల్లు మొత్తం, దీని ప్లింత్ ప్రదేశం 941.08 చ.అ, మొత్తం భూమి కొలత 181.20 చ.గజాలు. ఇది ఆర్.ఎస్.నం.298, కానూరు గ్రామ పంచాయతీ, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లాలో ఉన్నది, దీని సరిహద్దులు –<br>సరిహద్దులు<br>ఉత్తరం : పొరుగువారి ఆస్తి<br>దక్షిణం : పొరుగువారి ఆస్తి<br>తూర్పు : అందరూ వాడుకునే మార్గం<br>పశ్చిమం : రోడ్డు | 09.10.2024 | రూ. 32,74,523.76(రూపాయలు ముప్పై రెండు లక్షల డెబ్బైనాలుగు వేల ఐదువందల ఇరవై మూడు, పైసలు డెబ్బై ఆరు మాత్రమే) 11.10.2024 తేదీ నాడు | 16.04.25 లాంఛనగా స్వాధీనం చేసుకోబడినది. |

ఈ స్థిరాస్తితో ఎలాంటి లావాదేవీలు జరపవద్దని మరియు ఎవరైనా లావాదేవీలు జరిపితే, డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని డిమాండ్ నోటీసు తేదీ నుంచి డబ్బు చెల్లించేంత వరకు వడ్డీ మరియు ఇతర చార్జీలను ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ చార్జ్ చేస్తుందని రుణగ్రహీతను/సహ-రుణగ్రహీతలను మరియు గ్యారంటార్లను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

**తేదీ**: 19.04.2025
**స్థలం:** విజయవాడ

సంతకంచేసినవారు
**అధీకృత అధికారి**
ఎల్&టి ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

# విద్య,వైద్యం ,ఉపాధి ఏ సర్కార్

ఏ దేశానికైనా విద్యా,వైద్యం,ఉపాధి కీలకం. ఈ మూడు రంగాల్లో ప్రభుత్వం ప్రజల పట్ల వ్యవహరించే తీరే ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాల పని తీరుకు దర్పణంగా నిలుస్తుంది. ప్రస్తుతం భారతదేశంలో కేంద్రం,ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మూడు రంగాల్లో నాణ్యమైన పని తీరు వైపు అడుగులు వేసే ప్రయత్నాలు చేస్తున్నా సవాళ్ళు ఎదురవుతూనే ఉన్నాయి. భారతదేశం వంటి విస్తృత జనాభా కలిగిన దేశంలో విద్య అనేది ప్రగతి, సమానత్వం మరియు సామాజిక చైతన్యం కోసం అత్యంత కీలకమైన రంగం. ప్రభుత్వం విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఈ లక్ష్యాన్ని సాధించడంలో అనేక అవరోధాలు ఉన్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఒక పెద్ద సమస్య. అనేక పాఠశాలల్లో తక్కువ అర్హతలతో ఉపాధ్యాయులు పని చేస్తున్నారు, ఇది విద్యార్థుల నాణ్యతపై ప్రభావం చూపుతోంది. అలాగే డ్రాప్‌ఔట్ రేటు మరొక సమస్య. బాలికలు, తక్కువ ఆదాయ వర్గాల విద్యార్థులు మధ్యతరగతి మరియు ఉన్నత విద్యనుండి తప్పుకుంటున్నారు. మరొక ప్రధాన సమస్య నాణ్యతలో లోపం. విద్యా విధానాలు ఇప్పటికీ పాత తరహాలో ఉండటంతో పాటు, పాఠ్యాంశాలు కూడా పరిశ్రమ అవస రాలకు అనుగుణంగా ఉండటం లేదు. ఇది విద్యార్థుల ఉద్యోగ అవకా శాలపై ప్రభావం చూపు తుంది. ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 (జాతీయ విద్యా విధానం 2020)ను ప్రవేశపెట్టింది. దీనిలో భాగం గా ఉపాధ్యాయులకు నూతన శిక్షణ, బి ఎడ్ కోర్సులను బలపరచడం జరుగుతోంది. అదే విధంగా సాంకేతిక విద్యను ప్రోత్సహిస్తూ ఎడ్ టెక్ సంస్థలకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా నూతన మార్గాలు అందుబాటులోకి తీసుకొస్తోంది. వైద్య రంగం ప్రజల ఆరోగ్యం మరియు జీవన నాణ్యతను నిర్ధారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత ప్రభుత్వం ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉండేలా చేయాలనే లక్ష్యంతో ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను ప్రవేశపెట్టింది. అయితే ఈ రంగంలో కూడా అనేక సవాళ్లు ఉన్నాయి. ముఖ్యంగా గ్రామీణ మరియు మారుమూల ప్రాంతాల్లో వైద్య మౌలిక సదుపాయాలు చాలా తక్కువగా ఉన్నాయి. అనేక ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాలలో వైద్యుల కొరత ఉంది. ఇది ప్రజలను ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లేలా చేస్తుంది, ఇది అధిక వ్యయ భారం కలిగిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ ) సూచించిన నిష్పత్తి ప్రకారం ప్రతి వెయ్యి మంది కి ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారతదేశంలో ఈ నిష్పత్తి 0.8 మాత్రమే. దీన్ని మెరుగుపరచడానికి ప్రభుత్వం కొత్త మెడికల్ కళాశాలలు స్థాపిం చడం, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య బీమాను అందించడం మొదలై న చర్యలు తీసుకుంటోంది. అలాగే మానసిక ఆరోగ్యంపై దృష్టి పెడుతూ సంబంధిత సేవలను గ్రామీణ ప్రాంతాల్లో కూడా అందుబాటులోకి తేవాలని చూస్తోంది. భారతదేశంలో అధిక శాతం జనాభా యువతే. వీరి కి స్థిరమైన ఉపాధి అవకాశాలను కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. కానీ ఇటీవలి కాలంలో ఈ రంగంలో అనేక సమస్యలు ఎదురవు తున్నా యి. ముఖ్యంగా ఉద్యోగాల కొరత, నైపుణ్య లోపం, ప్రైవేట్ రంగంలో స్థిరతలేని ఉద్యోగాలు వంటి సవాళ్లు తలెత్తుతున్నాయి. ఎక్కువ శాతం యువత ఉద్యోగాల కోసం ప్రభుత్వ రంగంపైనే ఆధారపడుతున్నారు. అయితే అందరికీ ఉద్యోగాలు అందించగలగడం ప్రభుత్వం చేతిలో లేదు. ఇంకొక ముఖ్యమైన అంశం నైపుణ్యాల లోపం. ఉన్నత విద్య పూర్తిచేసిన యువతలో ఎక్కువశాతం ఉద్యోగాలకు తగిన నైపుణ్యాలు కలిగి ఉండటం లేదు. దీనికి పరిష్కారంగా ప్రభుత్వం జాతీయ నైపుణ్యాభివృద్ధి విధానాన్ని అమలు చేస్తోంది. యువతను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు రూపొందించబడుతున్నాయి. అలాగే స్టార్టప్ ఇండియా ,మేకిన్ ఇండియా వంటి పథకాల ద్వారా కొత్త ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రయత్నా లు జరుగుతున్నాయి. ఉత్తర భారత రాష్ట్రాలైన బిహార్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో విద్య, వైద్యం మరియు ఉపాధి రంగాల్లో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. ఉదాహరణకి బిహార్లో విద్యా సౌకర్యాలు చాలాచోట్ల అరకొరగా ఉన్నాయి.ఉపాధ్యాయుల కొరత, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటు ఎక్కువగా ఉంది. వైద్య సేవల్లో కూడా ఆసుపత్రుల కొరత, వైద్యుల లభ్యత తక్కువగా ఉంది. ఉపాధి అవకాశాలు ప్రైవేట్ రంగాల్లో తక్కువగా ఉండటంతో యువత నిరుద్యోగంగా మిగులుతోంది. ఉత్తరప్రదేశ్లో ప్రభుత్వం పాఠశాలల్లో టెక్నాలజీని ప్రవే శపెట్టే ప్రయత్నం చేసినా, జమీన్‌స్థాయిలో ఫలితాలు ఆశించినంతగా లేవు. ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉంది. అదే విధంగా ఉద్యోగాల కోసం యువత రాష్ట్రం వెలుపల వలసలు వెళ్తున్నారు. ఈ సమస్యలను పరిష్కరిం చేందుకు రాష్ట్రాలు విద్యా విధానాల్లో మార్పులు, వైద్య బడ్జెట్ పెంపు మరియు ఎస్ఎం ఈ రంగాల ప్రోత్సాహం ద్వారా మార్గం చూపించవచ్చు. దక్షిణ భారత రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విద్య, వైద్యం మరియు ఉపాధి రంగాల్లో దేశానికి మోడల్గా నిలుస్తున్నాయి. కేరళ రాష్ట్రం లిటరసీ రేటులో దేశంలోనే అగ్ర స్థానంలో ఉంది. ప్రభుత్వ పాఠశాలలు నాణ్యతా ప్రమాణాలను కలిగి ఉన్నాయి. అలాగే వైద్య సేవలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సులభమైన, ఖర్చు లేని సేవలను అందిస్తోంది. ఇది ప్రజల ఆరోగ్య స్థాయిని మెరుగు పరిచింది. తమిళనాడులో స్కూల్ విద్యా విధానాలు, వైద్య రంగ అభివృద్ధి మరియు పరిశ్రమల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు అధికంగా ఉన్నాయి. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం టీఎస్ఐపాస్, మిషన్ భగీరథ, వైద్యారోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవరత్నాల ద్వారా విద్య, ఆరోగ్యం మరియు ఉపాధి రంగాల్లో ప్రజలకి ప్రత్యక్ష మద్దతు అందించేందుకు ప్రయత్నిస్తోంది. విద్య, వైద్యం మరియు ఉపాధి బీఈ మూడు రంగాలు భారతదేశ భవిష్యత్ నిర్మాణానికి బలమైన పునాదులు. ప్రభుత్వం అనేక పథకాలు, విధానాలు తీసుకొచ్చినప్పటికీ, వాటి అమలులో సమర్థత లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రత్యేకించి ఉత్తర భారత రాష్ట్రాల్లో సవాళ్లు అధికంగా ఉండగా, దక్షిణ భారత రాష్ట్రాలు దార్శనిక అభివృద్ధిని చూపిస్తున్నాయి. అయితే దేశం మొత్తం అభివృద్ధి చెందాలంటే అన్ని రాష్ట్రాల్లో సమాన నిధులు, సామర్థ్యాలు, అవగాహన, పాలనలో పారదర్శకత మరియు ప్రజల సహకారం అవసరం. ప్రభుత్వ ప్రయాసలకు పౌరుల భాగస్వామ్యం కలవడం ద్వారా మాత్రమే భారతదేశం సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు సాగగలదు.

# భారతీయ రక్షణ రంగం మరింత బలపడాలి!



- ముప్పై వేల కోట్లకు చేరుకున్న రక్షణ ఎగుమతులు
- భారీగా పెరిగిన దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ
- 2029 కల్లా ఐదు లక్షల కోట్ల కు రక్షణ ఎగుమతులు చేరే అవకాశం
- ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తులను విస్తరించేందుకు పలు ఒప్పందాలు
- అంతర్జాతీయ రక్షణ ఉత్పత్తి కేంద్రంగా భారత్ మారటం ఖాయం


తేజస్వి
హైదరాబాద్


తాజాగా భారత రక్షణ శాఖా మంత్రి రాజ్ నాథ్ సింగ్ ది వీక్ పత్రిక నిర్వహించిన 'డిఫెన్స్ కాన్ క్లేవ్ 2025 –ఫోర్స్ ఆఫ్ ది ఫ్యూచర్ 'లో మాట్లాడుతూ ,'మన రక్షణ ఎగుమతులు ఈ ఏడాది ముప్పై వేల కోట్లకు చేరుకుంటాయని, 2029 నాటికి యాభై వేల కోట్లకు చేరుకుంటాయని అన్నారు. అలాగే దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ విలువ ఈ ఏడాది 1.60 లక్షల కోట్లను అధిగమిస్తుందని,2029 నాటికి మూడు లక్షల కోట్లను మించాలనే లక్ష్యం పెట్టుకున్నట్టు కూడా తెలిపారు. రక్షణ పరికరాల కోసం దిగుమతులపై ఆధారపడటం కూడా మన దేశం తగ్గించుకుంటుందని,దేశ అవసరాలు మాత్రమె కాకుండా,రక్షణ ఉత్పత్తులను మరింతగా ఎగుమతులు చేసేలా కూడా రక్షణ పారిశ్రామిక వ్యవస్థను రూపొందిస్తున్నామని కూడా స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలో భారత దేశం రష్యాతో ఉన్న మిత్రుత్వం ,సాంకేతిక,అలాగే స్వయం ఉత్పత్తి వల్ల 2029 కల్లా ఐదు లక్షల కోట్ల కు రక్షణ ఎగుమతులను పెంచుకునే శక్తి కూడా ఉంది. భారతదేశం తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలంటే, వాణిజ్య ఒప్పందాలు అనివార్యం. ఇప్పటి వరకు భారత్ కొన్ని ముఖ్య దేశాలతో ఉచిత వాణిజ్య ఒప్పందాలు చేసుకుంది. వీటి ద్వారా ఉత్పత్తులపై సుంకాలు తగ్గుతాయి, వాణిజ్యానికి తగిన చట్టాలను సరళతరం చేస్తాయి.రక్షణ రంగంలో కూడా ఉచిత వాణిజ్య ఒప్పందాలు కీలకంగా మారబోతున్నాయి. కొన్ని దేశాలు భారతదేశం నుండి తక్కువ ధరలకే నాణ్యమైన ఆయుధాలు కొనుగోలు చేయాలనుకుంటున్నాయి. వీటికి అవసరమైన చట్టపరమైన అవరోధాలను తొలగించేందుకు ఈ ఒప్పందాలు ఉపయోగపడతాయి.భవిష్యత్లో మరిన్ని దేశాలతో ఈ తరహా ఒప్పందాలు చేసుకోవడం ద్వారా, భారత్ రక్షణ రంగంలో అంతర్జాతీయంగా తన ఉనికిని స్థాపించగలదు. ఇది ఎగుమతులకు దారితీస్తుంది, తద్వారా లక్ష్యం అయిన యాభై వేల కోట్లు (ఐదు లక్షల కోట్ల రూపాయలు) రక్షణ ఎగుమతులు సాధ్యమవుతాయి.

భారత్, చైనా, పాకిస్తాన్ వంటి దేశాల మధ్య యుద్ధ భయాలు, అలాగే ప్రపంచ వ్యాప్తంగా కూడా యుద్ధం నెలకొనే వాతావరణం కనిపిస్తున్న నేపథ్యంలో, భారత్ తన స్వయం సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది.భారత్ ఒక అంతర్జాతీయ రక్షణ ఉత్పత్తి కేంద్రంగా మారితే, ఇతర దేశాల మద్దతు పెరుగుతుంది, దీన్ని బట్టి రాజకీయంగా గౌరవం, ప్రాధాన్యత పెరుగుతుంది.కొన్ని దేశాలతో రక్షణ సహకార ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా ఎగుమతులకు కొత్త అవకాశాలు వస్తాయి.

ప్రతి రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలు, విద్యా సంస్థలు, శిక్షణ కేంద్రాలు, స్టార్టప్లు వేరు వేరు రక్షణ ఉపరితలాలలో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి.భారతదేశం ఉత్పత్తి చేసిన ఆయుధాలు, పరికరాలు, వాహనాలు వంటి వాటిని అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శించడం ద్వారా ప్రపంచ మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది.గుమతి కోసం తయారు చేసే వస్తువులు అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. దీనికోసం ప్రత్యేక నాణ్యత నియంత్రణ బృందాలు ఏర్పాటు చేయాలి. రక్షణ రంగం అనేది నిరంతర మార్పులను ఎదుర్కొనే రంగం. కాబట్టి పరిశోధన, అభివృద్ధికి మద్దతు ఇవ్వడం అత్యంత అవసరం.

అలాగే దేశంలో ఇటువంటి రూపకల్పన జరుగుతూ ఉండగానే మన మిత్ర దేశమైన రష్యా సాయం కూడా తీసుకోవాలి. భారతదేశం మరియు రష్యా మధ్య రక్షణ రంగ సంబంధాలు చాలా కాలంగా కొనసాగుతున్నవి. ఈ రెండు దేశాల మైత్రీ, విశ్వాసపూరిత సంబంధాలు, ముఖ్యంగా రక్షణ రంగంలో అత్యంత బలంగా ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950ల నుంచే రష్యా (అప్పుడు సోవియట్ యూనియన్) భారతదేశానికి కీలక రక్షణ భాగస్వామిగా మారింది. అప్పటి నుండి ఇప్పటివరకు భారతదేశం గల అత్యంత శక్తివంతమైన ఆయుధ వ్యవస్థలలో చాలా భాగం రష్యా సహకారంతోనే వచ్చాయి.రష్యాతో ఉన్న మైత్రి సంబంధాల వల్ల భారత్కు వ్యూహాత్మకంగా విశ్వాసపాత్ర దేశంగా రష్యా నిలిచింది. ప్రత్యేకించి భారతదేశం ఎదుర్కొంటున్న భౌగోళిక సవాళ్ళను దృష్టిలో పెట్టుకుంటే, మైత్రి దేశాల నుండి అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం అందుకోవడం అనేది ఎంతో అవసరం. ఇందులో రష్యా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది.భారతదేశానికి అత్యవసరమైన, మరియు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పలు రష్యన్ ఆయుధాలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి. వీటి వల్ల భారత రక్షణ వ్యవస్థ బలోపేతం అయింది.రష్యా భారత్ కి అందిస్తున్న రక్షణ సహకారాన్ని గమనిస్తే,ఎస్–400 ట్రయంఫ్ వాయు రక్షణ వ్యవస్థ ఒకటి. ఈ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యుత్తమ వాయు ప్రత్యర్థి వ్యతిరేక క్షిపణి వ్యవస్థలలో ఒకటి. దీని ద్వారా శత్రు దేశాల నుండి వచ్చే యుద్ధ విమానాలు, క్షిపణులు, డ్రోన్లు మొదలైన వాటిని చాలా దూరం నుంచే ఛేదించవచ్చు. ఇది భారత వాయు పరిరక్షణ సామర్థ్యాన్ని అనూహ్యంగా పెంచుతుంది.సుఖోయ్–30 ఎమ్కెఐ యుద్ధ విమానాలు రెండోవి. ఇవి భారత వైమానిక దళంలో అత్యధికంగా ఉపయోగించబడుతున్న మల్టీ–రోల్ యుద్ధ విమానాలు. ఇవి గగనంలోనే కాకుండా భూభాగంపై, సముద్రంపై కూడా దాడులు చేయగలిగే సామర్థ్యం కలిగినవి. ఈ విమానాలు భారత అవసరాలకు అనుగుణంగా భారతదేశంలోనే మిగ్ సంస్థ ద్వారా తయారు చేయబడుతున్నాయి.రష్యా నుండి దిగుమతి చేసుకున్న టి–90 'భీష్మ' ట్యాంకులు భారత భూ దళానికి కీలకంగా మారాయి. ఇవి వేగంగా కదిలే, శక్తివంతమైన గన్తో శత్రువు పై తీవ్ర దెబ్బ తీయగలిగే సామర్థ్యం కలిగినవి.అకాలిస్ట్ క్లాస్ అణు సబ్మెరిన్లు మరియు కిలో క్లాస్ సబ్మెరిన్లు సముద్ర రక్షణలో భారత నౌకాదళానికి అత్యంత అవసరమైన అణు సబ్మెరిన్లు రష్యా సహకారంతో అందుబాటులోకి వచ్చాయి. ఇవి శత్రు నౌకలను, పాతాళ దాడులను సమర్థంగా ఎదుర్కొనడంలో ఎంతో సహాయపడుతున్నాయి.బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థ విషయానికి వస్తే , ఇది భారత–రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఒక అతి వేగవంతమైన సూపర్సోనిక్ క్షిపణి. భూమి మీదినుంచి, సముద్రంపై నుండి, గగనతలం నుండి ప్రయోగించవచ్చు. దీని వేగం, ఖచ్చితత్వం భారత రక్షణ వ్యవస్థను ప్రపంచ స్థాయిలో ప్రత్యేకంగా నిలబెట్టింది.

రష్యా సహకారంతో భారత్లోనే విమానాలు, ట్యాంకులు, క్షిపణులు తయారీ జరగడం వల్ల "ఆత్మనిర్భర భారత్" లక్ష్యం సాధించడానికి బలమైన బాటలు పడుతున్నాయి.రష్యా నుండి ఆయుధాలను పొందడం ద్వారా, భారత్ చైనా మరియు పాకిస్తాన్ వంటి ప్రత్యర్థి దేశాలపై వ్యూహాత్మక ఆధిపత్యం కొనసాగించగలుగుతోంది.ఇలా చూస్తే, రష్యాతో ఉన్న సుస్థిరమైన మైత్రీ సంబంధాలు భారతదేశ రక్షణ వ్యవస్థకు ఒక బలమైన వెన్నెముకగా నిలుస్తున్నాయి. అత్యాధునిక ఆయుధాల సరఫరాతో పాటు, స్వదేశంలో తయారీకి దోహదపడే విధంగా రష్యా సహకరించడంలో నిరంతరం ముందుంటోంది. ఇది కేవలం శక్తివంతమైన రక్షణ సాధనాల విషయంలో మాత్రమే కాకుండా, భవిష్యత్తులో భారత్ను ఒక రక్షణ ఎగుమతిదారుగా కూడా తీర్చిదిద్దే మార్గంలో ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

ప్రపంచంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడినా సమన్వయంతో వ్యవహరించే భారత్ రక్షణా రంగంలో కూడా బలపడితే , ఇక భారత్ త్వరలోనే సూపర్ పవర్ గా ఎదిగినా ఆశ్చర్యం లేదు.

# జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదం కలిసొచ్చేనా?




డా. ముచ్చుకోట. సురేష్ బాబు
9989988912


- కొత్త రూట్ మ్యాప్ ఆవిష్కరించిన కాంగ్రెస్
- అహింస, సామాజిక న్యాయం రాజ్యాంగ సమగ్రతలకు ప్రాధాన్యం
- అట్టడుగు స్థాయి సాధికారత ప్రతీకగా నిలవనున్న జై బాపు
- సమానత్వం, అణగారిన వర్గాల సాధికారత నిదర్శనంగా జై భీం
- నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా కాపాడటమే జై సంవిధాన్

'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' అనే నినాదంతో కాంగ్రెస్ కొత్త రోడ్మ్యాప్పు ఆవిష్కరించింది బెళగావిలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో, భారత జాతీయ కాంగ్రెస్ తన కొత్త సైద్ధాంతిక నినాదాన్ని ఆవిష్కరించింది – 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' – అహింస, సామాజిక న్యాయం రాజ్యాంగ సమగ్రత దాని ప్రాథమిక విలువలు పునరుద్ఘాటించే దిశగా నిర్ణయాత్మక మార్పును సూచిస్తుంది.

జై బాపు అంటే – అహింస, నైతిక నాయకత్వం మరియు అట్టడుగు స్థాయి సాధికారత ప్రతీక. గాంధీ భారత రాజకీయ నైతిక మూలాన్ని సూచిస్తాడు, అలాగే సత్యం, అహింస, సామాజిక సామరస్యం ఆయన నినాదాలు. అహింసా నిరోధకత ద్వారా ప్రజలను సమీకరించారు, సమ్మిళితత్వం, స్వరాజ్ (స్వయం పాలన)ను నొక్కి చెప్పారు. రాజకీయ దురాక్రమణ, విభజన వాక్చాతుర్యం ఉన్న యుగంలో, బాపును పిలవడం కరుణ, సంభాషణ, అట్టడుగు స్థాయి ప్రజాస్వామ్యం, అవసరాన్ని గుర్తు చేస్తుంది.

జై భీమ్ అంటే సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల సాధి, కా రత. అంబేద్కర్ కుల అణచివేతకు వ్యతిరేకంగా పోరాటానికి దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు, మహిళలకు న్యాయం కోసం కృషికి ప్రతీక. హిందూ కోడ్ బిల్లు, రిజర్వేషన్ వ్యవస్థతో సహా చట్టపరమైన హక్కులు, నిర్మాణాత్మక సంస్కరణలకు ఆయన పునాది వేశారు.

"జై భీమ్" అనేది నిజమైన ప్రజాస్వామ్యం సామాజికంగా అందరినీ కలుపుకొని ఉండాలి, వివక్షను చురుకుగా తొలగించాలి అనేదానికి శక్తివంతమైన జ్ఞాపిక.

జై సంవిధాన్ (రాజ్యాంగం) అంటే చట్ట పాలన, లౌకికవాదం మరియు ప్రజాస్వామ్య సంస్థలు. ప్రతి భారతీయ పౌరుడు హక్కులు, స్వేచ్ఛ సమానత్వానికి రాజ్యాంగం అంతిమ హామీ. ప్రజాస్వామ్య సంస్థలు ఒత్తిడిలో ఉన్నప్పుడు, రాజ్యాంగ విలువలను ఎంపిక చేసుకుని వర్తింపజేసి నప్పుడు లేదా విస్మరించినప్పుడు, రాజ్యాంగాన్ని పునరుద్ఘాటించడం, రాజకీయ నైతిక అవసరం. "జై సంవిధాన్" అనేది భారతదేశం ప్రజాస్వామ్య నిర్మాణాన్ని నిరంకుశ ధోరణులకు వ్యతిరేకంగా కాపాడటానికి చట్ట పాలనను కాపాడటానికి నిబద్ధతను సూచిస్తుంది.

జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' అనే నినాదం సమగ్ర దృక్పథాన్ని తెలియజేస్తుంది. ఈ నినాదం ఒకదానికొకటి ముడిపడి ఉంది: నైతిక సమగ్రత (బాపు), సామాజిక న్యాయం సమానత్వం (భీమ్), ప్రజాస్వామ్య పాలన (సంవిధాన్)

కుల ధ్రువణత, మతతత్వం, ప్రజాస్వామ్య తిరోగమనం పెరుగుతున్న వాతావరణంలో, ఈ త్రయం ప్రగతిశీల, సమ్మిళిత రాజ్యాంగబద్ధమైన భారతదేశం కోసం ఏకీకృత చట్రాన్ని అందిస్తుంది. ఇది కేవలం నినాదం కాదు, ఇది ప్రజల విశ్వాసాన్ని పునర్నిర్మించడానికి భారతదేశం అసలు ప్రజాస్వామ్య వాగ్దానాలతో రాజకీయాలు తిరిగి సమలేఖనం చేయడానికి ఒక ప్రణాళిక. పెరుగుతున్న అంతరాలు, ధ్రువణత, బలహీనపడుతున్న ప్రజాస్వామ్య సంస్థల నేపథ్యంలో, ఈ నినాదం మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు రాజ్యాంగ తత్వాలు సమలేఖనం చేస్తుంది. భారతదేశ బహుత్వ మరియు సమ్మిళిత స్ఫూర్తికి సంరక్షణ కాంగ్రెస్ తీసుకుంది. కుల అసమానతలు, మత విభజన, ప్రజాస్వామ్య దిగజారుడుతనం వంటి ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడం ద్వారా దాని ఔచిత్యాన్ని పునరుజ్జీవింపచేయడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ఈ సైద్ధాంతిక పునఃస్థాపన భారత ప్రజాస్వామ్యంలో ఏకీకృత శక్తిగా దాని చారిత్రక పాత్రను తిరిగి పొందేందుకు కాంగ్రెస్ పునరుద్ధరించిన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. 2016లో రాష్ట్రల ఎన్నికలు, 2029 లోక్సభ ఎన్నికలు దాని పునర్నిర్మాణ విధానానికి పరీక్షా కాలం, పార్టీ దీనిని కీలకమైన మలుపుగా భావిస్తోంది. కాంగ్రెస్ ఇప్పుడు అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు ప్రణాళిక రూపొందించింది. ఉద్భవిస్తున్న నాయకులను శక్తివంతం చేయడానికి, కార్యకర్తలను తిరిగి శక్తివంతం చేయడానికి, భారతదేశం వైవిధ్యాన్ని మరింత ప్రామాణికంగా ప్రతిబింబించడానికి ఉపయోగపడుతుంది. లింగ మరియు సామాజిక సమానత్వం కోసం కాంగ్రెస్ పిలుపునిస్తోంది. లింగ సమానత్వం. బలమైన మహిళా నాయకులు వారసత్వం ఉన్నప్పటికీ, కీలక పదవుల్లో మహిళలు గణనీయంగా తక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మహిళల నైతిక నాయకత్వం కోసం గాంధీ దృష్టి, లింగ సమానత్వం కోసం అంబేద్కర్ రాజ్యాంగ నిబద్ధత ఇప్పుడు పార్టీ సంస్కరణలకు మార్గనిర్దేశం చేయాలి. 2023 రాయ్పూర్ ప్లీనరీ సమావేశంలో పరిష్కరించబడినట్లుగా – మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు ఓబిసిలకు 50% రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా పార్టీ నిర్మించడానికి అత్యవసరం. ఎన్నికల్లో బీజేపీ తప్పుడు కథనాలు ఎదు–ర్కోవడంలో అలాగే దాని విధాన వాగ్దానాలను తెలియజేయడంలో విఫలమైనప్పుడు కాంగ్రెస్ తన కమ్యూనికేషన్ లోపాలు అంగీకరించింది. న్యాయ్, ఎంజిఎన్ఆర్ఇజిఎకు సంస్కరణలు, అగ్నిపథ్ మరియు ఎంఎస్పిపై వైఖరి వంటి కీలక విషయాలు మ్యానిఫెస్టోలో తక్కువ స్థాయిలో ఉన్నాయి. కాంగ్రెస్ తన కమ్యూనికేషన్ వ్యూహాన్ని బలోపేతం చేయడం, ఆకర్షణీయమైన కథనాలను నిర్మించడం, డైనమిక్ నాయకత్వాన్ని అంచనా వేయడంలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది. ఓటరు విశ్వాసాన్ని గెలుచుకోవడానికి మ్యానిఫెస్టోల కంటే ఎక్కువ అవసరం – దీనికి విశ్వసనీయత, స్పష్టత, స్థిరమైన ప్రభుత్వం అవసరం. 2029 వైపు, నిర్మాణాత్మక రీసెట్ చేయడానికి కాంగ్రెస్ కసరత్తు చేస్తోంది. పునరుజ్జీవన మార్గంలో ఓబీసీ, దళిత, మైనార్టీ, ప్రాంతీయ నాయకులను నిర్ణయం తీసుకునే సంస్థలలోకి చేర్చడం కూడా ఉంటుంది, తద్వారా కాంగ్రెస్ నిజమైన ప్రాతినిధ్య జాతీయ శక్తిగా అభివృద్ధి చెందుతుందని నిర్ధారిస్తుంది. బీహార్, అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి 2026లో పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో సత్తా చూపాలని ధృఢ


# "చైనా వలలో చిక్కిన ట్రంప్" - అమెరికా, యూరప్ మొత్తం విలవిల

చైనా తాజాగా తీసుకున్న అరుదైన ఖనిజాల ఎగుమతుల నిషేధం అమెరికాకు మామూలు హెచ్చరిక కాదు. ఇది నేరుగా భద్రతను ఉద్దేశించిన చైనా కొట్టిన బలమైన దెబ్బ. ట్రంప్ సర్కారు చైనాతో వాణిజ్య యుద్ధాన్ని వ్యూహాత్మకంగా మొదలు పెట్టినప్పటికీ, అందులో భద్రతా సంబంధ విభాగాలను తక్కువ అంచనా వేసింది. ఇప్పుడు ఆ పొరపాటు మూల్యాన్ని చెల్లించాల్సిన పరిస్థితి అమెరికాకు దాపురించింది. ప్రపంచ వ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే అరుదైన ఖనిజాల్లో దాదాపు 70 శాతం చైనా నుంచే వస్తుంది. అగ్రరాజ్యం అయిన అమెరికా వాటా కేవలం 11.4 శాతం మాత్రమే. అది కూడా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి దిగుమతులు లేకపోతే ఎంతమాత్రం సరిపోదు.

చైనా ఏడింటికిపైగా కీలక ఖనిజాలపై నిషేధం విధించి, వాటిని ఎగుమతి చేయాలంటే ప్రత్యేక లైసెన్సులు తప్పనిసరి చేసింది. సమారియం, గాడోలినియం, డైస్ప్రోరియం వంటి ఖనిజాలు అమెరికా రక్షణ వ్యవస్థకు మౌలికంగా అవసరం. ఎఫ్–35 యుద్ధవిమానాలు, జలాంతర్గాములు, రాడార్ వ్యవస్థలు, మానవరహిత వైమానిక వాహనాలు, స్మార్ట్ బాంబుల తయారీలో ఇవి కీలకం. ఇవి లేకుండా నూతన తరం రక్షణ సాంకేతికత అభివృద్ధి అసాధ్యం.

ఈ నిషేధంతో అమెరికా మాత్రమే కాదు, యూరప్ దేశాలూ కూడా కుదేలవుతున్నాయి. యూరోపియన్ యూనియన్ అవసరాల్లో సగం వరకు చైనా మీద ఆధారపడి ఉంది. సెమీ కండక్టర్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఆటోమొబైల్ పరిశ్రమలు ఇలా ప్రతి విషయంలో యూరప్ దేశాలకు కూడా ఈ ఖనిజాల కోసం చైనా పై ఆధారపడి ఉన్నాయి.

చైనాతో వ్యూహాత్మక పోటీ కొనసాగుతున్న తరుణంలో ట్రంప్ తీసుకున్న తొందరపాటు నిర్ణయాల వల్ల అమెరికానే కాదు మొత్తం యూరప్ దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ట్రంప్ చైనాతో గోక్కొని పొరపాటు



చేసాడని విశ్లేషకులు విమర్శిస్తున్నారు. ట్రంప్ పాలనలో చైనాపై విధించిన ప్రతీకార సుంకాలు చివరకు అమెరికానికే బూమేరాంగ్ అయాయి. 2024లో అమెరికా రక్షణ శాఖ అధ్యక్షుడికి ఇచ్చిన నివేదిక ప్రకారం, అరుదైన ఖనిజాల విషయంలో చైనాపై ఆధారపడటమే జాతీయ భద్రతకు పెద్ద ముప్పు అని ముందే హెచ్చరించింది. ఇప్పుడు అదే యథార్థమైంది.

ఇలాంటి పరిస్థితుల్లో "మైన్ టు మాగ్నెట్" పేరిట అమెరికా ఐదేళ్ల ప్రణాళికను రూపొందించినా, ఇది దీర్ఘకాలిక పరిష్కారం మాత్రమే .తక్షణ పరిష్కారం కాదు. ఇప్పటికిప్పుడు అవసరాలను తీర్చే పరిష్కార మార్గం కనిపించడంలేదు.

ట్రంప్ ఆర్థిక సలహాదారు కెవిన్ హసెట్ ప్రకారం, ఈ పరిణామం అమెరికాకు ఒక హెచ్చరిక. చైనా నిర్ణయం వల్ల మౌలిక రంగాలన్నింటిలో ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఒప్పుకున్నారు. తాము చైనా నిర్ణయాన్ని అధ్యయనం చేస్తున్నామని, ఇతర ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నామని చెప్పారు.ఇది కేవలం దౌత్య భాష (మేకపోతు గాంభీర్యం)

అయితే ఇది కేవలం వాణిజ్య సమస్య కాదు. ఇది గ్లోబల్ పవర్ డైనమిక్స్ను మార్చే స్థాయికి చేరిన వ్యూహాత్మక పోరాటం. చైనా ఇప్పటి నిర్ణయంతో భౌగోళిక రాజకీయాలలో తాను అగ్రస్థానానికి చేరదగినదని ఘనంగా ప్రకటించినట్లైంది. ట్రంప్ దూకుడుతో చైనాపై వేసిన ఆంక్షలన్నీ ఇప్పుడు అమెరికా పైనే రివర్స్ గేర్ లో తిప్పి కొడుతున్నాయి.

ఈ సంక్షోభం అమెరికా నేతృత్వంలో ఉన్న పాశ్చాత్య దేశాలకు భద్రత, ఆర్థికవ్యవస్థల మీద ప్రాథమిక ప్రశ్నలు వేస్తోంది. చైనా ఎప్పుడూ ఒక వ్యాపార భాగస్వామి కాదు. అది ఒక వ్యూహాత్మక ప్రత్యర్థి అన్న నిజం మరింత స్పష్టమవుతోంది. దీని అర్థం ఏంటంటే పరస్పర ఆధారిత ప్రపంచంలో దుర్నీతి, ముందు చూపు లేకుండా అనాలోచిత వ్యూహాలతో ముందుకు పోతే, తిరుగులేని మూల్యం చెల్లించాల్సి వస్తుంది.


డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com


SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## అపాచీ ఆర్‌ఆర్ 310ని ఆవిష్కరించిన టివిఎస్

బెంగళూరు : టీవీఎస్ మోటార్ కంపెనీ (TVSM) – టూ మరియు త్రీ-వీలర్ సెగ్మెంట్ లో ప్రముఖ గ్లోబల్ ఆటోమేకర్ – సూపర్ ప్రీమియం స్పోర్ట్స్ మోటార్ సైకిల్ కేటగిరీలో తన ఫ్లాగ్‌షిప్ ఆఫర్‌గా అప్‌డేట్ చేయబడిన టివిఎస్ అపాచీ ఆర్‌ఆర్ 310ని ఆవిష్కరించింది. 2025 ఎడిషన్ ఓబిడి-2B నిబంధనలకు అనుగుణంగా ఉంది. ఇది TVS అపాచీ సిరీస్ యొక్క 20వ వార్షికోత్సవం మరియు ప్రపంచవ్యాప్తంగా 6 మిలియన్ల కస్టమర్లను అధిగమించిన మైలురాయిని గుర్తు చేస్తుంది. TVS Apache RR 310 అనేది నాలుగు దశాబ్దాల TVS రేసింగ్ ఆధిపత్యం నుండి రూపొందించబడిన ఒక అద్భుతమైన కళాఖండం. స్వచ్ఛమైన పనితీరు కోసం రూపొందించబడింది, ఇది ఆసియా రోడ్ రేసింగ్ ఛాంపియన్ షిప్ (ARRC)లో 1:49.742 సెకన్ల అత్యుత్తమ ల్యాప్ సమయం మరియు 215.9 km/h వేగంతో అత్యధిక వేగంతో ఆధిపత్యం చెలాయించిన రికార్డ్-షాటరింగ్ మెషిన్ నుండి ప్రేరణ పొందింది. ఇది కేవలం మోటార్ సైకిల్ కాదు-ఇది వేగం, ఖచ్చితత్వం మరియు రేసింగ్ వంశపారంపర్యానికి సంబంధించిన ప్రకటన. 2017లో తొలిసారిగా ప్రారంభించబడిన టివిఎస్ అపాచీ ఆర్‌ఆర్ 310 పవర్, టెక్నాలజీ మరియు డిజైన్‌లో బెంచ్ మార్క్‌లను సెట్ చేస్తూ సూపర్ స్పోర్ట్ మోటార్ సైకిల్ విభాగంలో అగ్రగామిగా నిలిచింది. నిరంతర పరిణామంతో, తాజా అప్‌గ్రేడ్ దాని ఆకర్షణ మరియు రైడింగ్ అనుభవాన్ని పెంచే కీలకమైన మెరుగుదలలను పరిచయం చేస్తుంది.




## టైటాన్ నెబ్యులాతో అక్షయ తృతీయను



ఈ అక్షయ తృతీయను టైటాన్ నెబ్యులాతో జరుపుకోండి, సాంప్రదాయ కళాత్మకతను ఆధునిక డిజైన్ తో మిళితం చేసే అద్భుతమైన 18కె బంగారు టైమ్ పీస్ లు. బంగారాన్ని బహుమతిగా ఇచ్చే పురాతన ఆచారాన్ని గౌరవిస్తూ, నెబ్యులా పురుషులు మరియు మహిళలకు చేతితో తయారు చేసిన గడియారాలను అందిస్తుంది, ఇవి వారసత్వ సంపదగా మరియు శాశ్వత సంపదకు చిహ్నాలుగా పనిచేస్తాయి. ఈ సీజన్ సేకరణలు లస్టర్, ఆర్ట్ డెకో మరియు వర్ష చక్కదనం, బోల్డ్ జ్యామితి మరియు రుతుపవనాల నుండి ప్రేరేపితమైన అందాన్ని సంగ్రహిస్తాయి, ప్రతి ఒక్కటి ఇన్-హౌస్ మేడ్-ఇన్-ఇండియా కదలికల ద్వారా ఆధారితం మరియు నీలమణి క్రిస్టల్ గ్లాస్ ద్వారా రక్షించబడింది. BIS-సర్టిఫైడ్ స్వచ్ఛత మరియు జీవితకాల సేవతో, నెబ్యులా గడియారం బహుమతి కంటే ఎక్కువ.

## ఇన్ఫినిక్స్ నోట్ 50 ఎస్ 5జి+ వచ్చేసింది



న్యూ ఢిల్లీ : ఇన్ఫినిక్స్ అనేది కొత్త తరం స్మార్ట్‌ఫోన్ బ్రాండ్. అది ఈరోజు దాని లాంచ్‌ని నోట్ 50 ఎస్ 5జి+ అనే స్మార్ట్‌ఫోన్ బ్రాండ్‌తో కొత్త తరం ఫోన్‌ని లాంచ్ చేసింది. అది డిజైన్‌లో బార్ డిజైన్‌ని మెరుగుపరిచిన పవర్ హౌస్. అది మెరుగైన పనితీరుని వినియవగదరుని అనుభవాన్ని అందిస్తుంది. అది ఇండియా యొక్క సన్నని మరియు 144Hz కర్వ్ కలిగిన ఏమోలెడ్ డిస్ప్లేని కలిగి ఉంటుంది మరియు అది కొత్త పరిశ్రమల యొక్క ప్రమాణాలను సెట్ చేస్తుంది. ఈ ఫ్లాగ్ షిప్ పరికరం స్మార్ట్‌ఫోన్ డిజైన్ మరియు టెక్నాలజీతో ముందుకు క్రమంగా కొనసాగుతుంది. నోట్ 50 ఎస్ 5జి+ అనేది ముఖ్యంగా ఫ్లిప్కార్ట్‌లో అందుబాటులో ఉంటుంది. అది మెరైన్ డ్రిఫ్ట్ బ్లూ (వేగన్ లెదర్), టైటానియం గ్రే(మెటాలిక్ ఫినీష్), బుర్గండీ రెడ్ (మెటాలిక్ ఫినీష్) అనే మూడు ఆకర్షణీయమైన రంగులలో లాంచ్ చేసిన రోజు ధరగా 14,999 రూపాయలకు(ఆఫర్స్‌తో పాటు) అందుబాటులో ఉంటుంది.

"ఇన్ఫినిక్స్ వద్ద మన ఉత్పత్తి యొక్క అనుభవాన్ని మెరుగుపరచడంలో వేసే ముందు అడుగు అది వినియోగదారుల పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు తయారు చేయబడినది. నోట్ 50 ఎక్స్ 5జి+ని మా వినియోగదారుల కోసం ఈ మధ్య లాంచ్ చేయబడినది. దానిలో మేము ఎక్స్ ఓ ఎస్15 అనే చొరవతో మొదలుపెట్టాము. దానిలో మేము సాఫ్ట్వేర్ ఆధారిత వినియోగదారుల అనుభవాలను అప్గ్రేడ్ చేసాము. అది అందరికీ బాగా నచ్చింది. అది మన వినియోగదారులు అందరూ కలిసి సృష్టించగలరు అనే నమ్మకాన్ని మాలో పెంపొందించింది. నోట్ 50 ఎస్ 5జి+ తో మేము బార్‌ని పెంచుతున్నాము- ప్రీమియం సిఎంఎఫ్‌తో అది మంచి పనితీరు ని మరియు సన్నని 144Hz కర్వ్‌తో కూడిన ఏమోలెడ్ డిస్ప్లేని ఈ విభాగంలో అందిస్తుంది" అని ఇన్ఫినిక్స్ ఇండియా యొక్క సిఈఓ అనీష్ కపూర్ అన్నారు.

## ఐటెల్ ఏఐ -పవర్డ్ ఏ95 5జి స్మార్ట్‌ఫోన్ విడుదల





టెక్నాలజీని అందరికీ అందుబాటులోకి తేవాలనే దృష్టితో ఐటెల్ తన ఇటీవలి స్మార్ట్‌ఫోన్ పవర్హౌస్ - A95 5Gను అధికారికంగా ఆవిష్కరించింది. ఇది మన్నిక,విశ్వసనీయ పనితీరు, మరియు మెరుపు-వేగవంతమైన 5G కనెక్టివిటీకి ప్రాధాన్యతనిచ్చే వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఏ95 5 జి ఐపి 15 రేటింగ్తో వస్తోంది, ఇది దుమ్ము మరియు నీటి స్ప్లాష్ల నుండి రక్షణను అందిస్తూ, నిత్యజీవితపు కఠినతలను తట్టుకునేలా రూపొందించబడింది. ఈ స్మార్ట్ఫోన్తో పాటు, ఐటెల్ యొక్క సూపర్ ఇంటెలిజెంట్ ఏఐ అసిస్టెంట్ - ఐవానాను పరిచయం చేసింది. ఇది వినియోగదారుల రోజువారీ పనులను మరింత వేగంగా, సులభంగా, మరియు స్మార్ట్గా నిర్వహించేందుకు సహాయపడుతుంది. ఏ95 5జి రెండు డైనమిక్ వేరియంట్లు: 4జిబి ర్యాం వేరియంట్ - 9,599, 6 జిబి ర్యాం వేరియంట్ - 9,999 లలో అందుబాటులో ఉంది.

16 సంవత్సరాలకు పైగా వారసత్వం కలిగిన ఐటెల్, "మంచి జీవితాన్ని ఆస్వాదించండి" అన్న బ్రాండ్ తత్వంతో ముందుకు సాగుతోంది. అందరికీ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయాలనే దృఢనిశ్చయంతో, ఐటెల్ బడ్జెట్కు అనుగుణంగా వినియోగదారులకు నమ్మదగిన స్మార్ట్ లైఫ్ ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నాలజీకి ముందస్తు ప్రాప్యత లేని వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని, వారి జీవితాలను మెరుగుపరచేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజాస్వామ్యీకరించడంలో ఐటెల్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ దిశగా సాగిన 16 ఏళ్ల అభివృద్ధితో, బ్రాండ్ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 70కు పైగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో తన శక్తివంతమైన ఉనికిని ఏర్పాటు చేసుకుంది. ఐటెల్ ఉత్పత్తుల పోర్ట్ఫోలియోలో స్మార్ట్ఫోన్లు, టీవీలు, ల్యాప్టాప్లు, గృహోపకరణాలు, స్పీకర్లు, ఉపకరణాలు మరియు ఇతర ఎలక్ట్రానిక్స్ ఉన్నాయి. 2021లో, ఐటెల్ No.1 ఫీచర్ ఫోన్ బ్రాండ్గా గుర్తింపు పొందడమేకాక, $75 ధర విభాగంలో గ్లోబల్ #1 స్మార్ట్ఫోన్ బ్రాండ్గా కూడా ర్యాంక్ చేయబడింది.

## 13% కొత్త వ్యాపార వృద్ధి సాధించిన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్

ముంబై 5: మార్చి 31, 2025తో ముగిసిన సంవత్సరానికి ఆడిట్ చేయబడిన స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాలను హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ డైరెక్టర్ల బోర్డు ఆమోదించింది మరియు ఆమోదించింది. కంపెనీ అన్ని కీలక మెట్రిక్‌లలో ఆరోగ్యకరమైన పనితీరును అందిస్తూనే, ఈ రంగం కంటే వేగంగా అభివృద్ధి చెందింది. నిలకడ: 13వ మరియు 61వ నెలల్లో మా పట్టుదల వరుసగా 87% మరియు 63% వద్ద ఉంది. ముఖ్యంగా, మా 61వ-నెల నిలకడ 1000 బేసిస్ పాయింట్ల గణనీయమైన మెరుగుదలను సాధించింది, ఇది కంపెనీ యొక్క లోతైన కస్టమర్ ఎంగేజ్ మెంట్ మరియు సమర్థవంతమైన నిలుపుదల కార్యక్రమాలను ప్రదర్శిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఒ విభా పదాల్కర్ మాట్లాడుతూ "గత ఆర్థిక ఏడాదిలో మా పరిధిని మరింతగా పెంచుకున్న సంవత్సరం, మా విలువ ప్రతిపాదనలను పదును పెట్టడం మరియు మా వ్యాపార నమూనా యొక్క స్థితిస్థాపకతను ప్రదర్శించడం జరిగింది. మేము 2025 కోసం ప్రైవేట్ రంగంలో 30 బిపిఎస్ నుండి 15.7% వృద్ధి సాధించామని అన్నారు. వ్యక్తిగత ఏపిఈలో 18% వృద్ధిని నివేదించడం సంతోషంగా ఉందని హర్షం వెలుబుచ్చారు.

## భారీగా పెట్టుబడులను ఆకర్షిస్తున్న 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం



తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంతో ఈ బృందం వారం రోజుల జపాన్ పర్యటనలో ఉంది.

టోక్యో చేరుకున్న తర్వాత, భారత రాయబారి సిబి జార్జ్ ప్రతినిధి బృందానికి హృదయపూర్వక స్వాగతం పలికి వారి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు.

ఈ పర్యటన సందర్భంగా, ముఖ్యమంత్రి భారత రాయబారితో పరస్పర ఆసక్తి ఉన్న కీలక సమకాలీన అంశాలపై అర్థవంతమైన చర్చలు జరిపారు. పార్లమెంటు సభ్యుడు కె.రఘురామ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ వి. శేషాద్రి, హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్. రెడ్డి మరియు ఇతరులు ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో 2025లో 'తెలంగాణ పెవిలియన్'ను ప్రారంభిస్తారు.

టోక్యోలోని భారత రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో కొన్ని ఛాయాచిత్రాలను షేర్ చేస్తూ, "భారతీయ హౌస్ లో గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి మరియు ఆయన ప్రతినిధి బృందానికి రాయబారి సిబి జార్జ్ స్వాగతం పలికారు. గౌరవనీయులైన ఎంపీలు శ్రీమతి కనిమొళి కరుణానిధి, కుందూరు రఘువీర్ రెడ్డి మరియు మాజీ సహాయ మంత్రి మరియు ఎంపీ నెపోలియన్ కూడా హాజరయ్యారు.

"పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో, ముఖ్యమంత్రి మరియు ఆయన ప్రతినిధి బృందం జపాన్ నుండి అగ్రశ్రేణి కంపెనీ కార్యనిర్వాహకులు, పారిశ్రామికవేత్తలు మరియు వివిధ ప్రతినిధులతో సమావేశమవుతారు. పెట్టుబడిదారులతో షెడ్యూల్ చేయబడిన సమావేశాలలో, ముఖ్యమంత్రి నేతృత్వంలోని అధికారిక బృందం తెలంగాణలో పెట్టుబడి అవకాశాలను విస్తృతం చేస్తుంది మరియు రాష్ట్రంలో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన పారిశ్రామిక మరియు సాంకేతిక సహకారం గురించి జపాన్ కంపెనీలకు తెలియజేస్తుంది.

## "మిడ్ నైట్ కార్నివాల్ "ప్రారంభించిన ఎంజి మోటార్

గురుగ్రామ్ : సౌకర్యంతో కారు కొనుగోలు చేసే అనుభవాన్ని పునర్నిర్వచించడానికి, తమ ఫ్లాగ్ షిప్కో ఎస్యువిసం ఉల్లాసభరితమైన కొత్త కాంపైన్, ఎంతగానో ఇష్టపడే ఎంజి హెక్టార్- "మిడ్ నైట్ కార్నివాల్"ను జెఎస్‌డబ్ల్యూ మోటార్ ఇండియా ప్రారంభించింది. ఈ ప్రత్యేకమైన కాంపైన్ పరిమిత సమయం వరకు ప్రతి వారాంతంలో అర్ధ రాత్రి వరకు తెరిచి ఉండే షోరూంలను సందర్శించవలసిందిగా కస్టమర్లను ఆహ్వానిస్తోంది. ఈ ఆఫర్ సమయంలో భాగంగా, 20 లక్కీ ఎంజి మోటార్ బయ్యర్లు రూ. 4 లక్షల విలువైన ప్రత్యేకమైన ప్రయోజనాలతో పాటు లండన్ కు పర్యటించే కలల ట్రిప్‌ను గెలుచుకోవచ్చు.

ఆఫర్ ప్రోగ్రాం సమయంలో, జెఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా కారు కొనుగోలు ఉత్సాహాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడిన విలువ ప్రోత్సాహిత ఆఫర్లను కూడా తెస్తోంది. కొత్త హెక్టర్ బయ్యర్లు 2 అదనపు సంవత్సరాల రోడ్ సైడ్ సహాయంతో పాటు స్టాండర్డ్ 3 సంవత్సరాల వారంటీకి అదనంగా 1 లక్ష కిమీ/2 సంవత్సరాల దీర్ఘకాల వారంటీని కూడా పొందవచ్చు. ఇది చింతలు లేని 5 సంవత్సరాల యాజమాన్యాన్ని నిర్ధారిస్తోంది. ప్రస్తుతం రిజిస్టర్ చేయబడిన హెక్టర్ వాహనాల కోసం కాంపైన్ 50% RTO ప్రయోజనాలు మరియు MG Accessories పొందే అవకాశం కూడా అందిస్తోంది. అలాంటి చొరవలు SUVకి పెరుగుతున్న ఔత్సాహికుల సంఖ్యకు MG మోటార్ ఇండియా వారి నిబద్ధతను పునరుద్ఘాటిస్తోంది.

రాకేష్ సేన్, సేల్స్‌హెడ్, జెఎస్‌డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా మాట్లాడుతూ "ఎంజి హెక్టార్ భారతదేశంలోని ఎస్‌యువిని ఇష్టపడే వారికి ఆదర్శవంతమైన మోడల్‌గా ఎల్లప్పుడూ నిలిచింది మరియు మా మిడ్‌నైట్ కార్నివాల్ ఆ వారసత్వం యొక్క విలక్షణమైన సంబరం. గుర్తుండిపోయే అనుభవాలతో ఆకర్షణీయమైన ఆఫర్లను కలపడం ద్వారా, మేము నిజమైన ప్రత్యేకతలో భాగంగా ఉండటానికి మా ప్రస్తుత మరియు భవిష్య కస్టమర్ల కోసం అవకాశాలను సృష్టిస్తున్నాం." అన్నారు.



## బరువు నిర్వహణకు బాదంతో ప్రయోజనాలు



కొత్త పీర్-రివ్యూడ్ ప్రచురణలో, ప్రపంచంలోని ప్రముఖ ఆరోగ్య,పోషకాహార నిపుణులు ప్రతిరోజూ బాదం తినడం కార్డియోమెటబాలిక్ ఆరోగ్యానికి అర్థవంతమైన ప్రయోజనాలను అందిస్తుందని తేల్చారు. పదకొండు మంది శాస్త్రవేత్తలు, వైద్యులు బాదం మరియు కార్డియోమెటబాలిక్ ఆరోగ్యంపై పరిశోధనలు చేయటంతో పాటుగా బాదం ప్రయోజనాలపై ఏకాభిప్రాయానికి వచ్చారు. ప్రతి రోజూ బాదం తినడం వల్ల గుండె ఆరోగ్యం, బరువు నిర్వహణ, గట్ మైక్రోబయోమ్‌కు మేలు జరుగుతుందని నిపుణులు కనుగొన్నారు. బాదం ఎక్కువగా తీసుకోవడం (కనీసం 50గ్రా/1.8oz లేదా రోజుకు దాదాపు రెండు సర్వింగ్స్) కొంత మందిలో కొద్దిపాటి బరువు తగ్గడానికి సహాయపడుతుందని కూడా ఈ పరిశోధన తేల్చింది.

కార్డియోమెటబాలిక్ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి మరియు మానవ ఆరోగ్యాన్ని కాపాడటంలో బాదం పాత్రను అన్వేషించడం చాలా ముఖ్యం. "బాదం ఒక శక్తివంతమైన పోషక ప్యాకేజీని సూచిస్తుంది, ప్రపంచంలోనే ఎక్కువ పరిశోధన చేయబడిన ఆహారాలలో ఒకటి" అని ఈ పరిశోధనా పత్రం యొక్క సహ రచయిత, వాషింగ్టన్ విశ్వవిద్యాలయంలో ఎపిడెమియాలజీ ప్రొఫెసర్,ప్రపంచ ప్రముఖ పోషకాహార నిపుణుడు డాక్టర్ ఆడమ్ డ్రూనోవ్స్కీ అన్నారు".

"ఆసియన్ భారతీయులలో కార్డియోమెటబోలిక్ వ్యాధుల ప్రాబల్యం పెరుగుతున్న దృష్ట్యా, బాదం వంటి పోషకాలు అధికంగా ఉండి, తక్కువ గ్లైసెమిక్ కలిగినఆహారాలు LDLకొలెస్ట్రాల్, డయాస్టోలిక్ రక్తపోటు మరియు ఫాస్టింగ్ గ్లూకోజ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి" అని ఫోర్టిస్ సెంటర్‌ఫర్ డయాబెటిస్,ఒబేసిటీఅండ్ కొలెస్ట్రాల్) చైర్మన్, భారతదేశంలోని నేషనల్ డయాబెటిస్ ఒబేసిటీ అండ్ కొలెస్ట్రాల్ ఫౌండేషన్ (NDOC) అధిపతి డాక్టర్ అనూప్ మిశ్రా అన్నారు.

## మెడ్ ట్రానిక్‌తో అపోలో హాస్పిటల్ మూత్ర పిండ ప్రత్యేక చికిత్స కేంద్రం

ఇండోర్‌లోని ప్రముఖ హెల్త్ కర్ ప్రొవైడర్‌లలో ఒకటైన అపోలో హాస్పిటల్, మూత్రపిండాల నిర్మూలన చికిత్స కోసం ఒక ప్రత్యేక కేంద్రాన్ని స్థాపించడానికి మెడికల్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్ అయిన మెడ్ ట్రానిక్ ఇండియాతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. మెమోరాండంఆఫ్ అండర్స్టాండింగ్ సంతకం ద్వారా అధికారికంగా రూపొందించబడింది, ఈ సహకారం ప్రాథమికంగా నిరోధక మరియు అనియంత్రిత రక్తపోటు ఉన్న రోగులకు చికిత్స ఎంపికలను మెరుగుపరచడం, వారి మొత్తం ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

ఇండోర్లోని మెడ్ట్రానిక్ మరియు అపోలో హాస్పిటల్స్ మూత్రపిండాల నిర్మూలన చికిత్సలో ఆరోగ్య సంరక్షణ నిపుణుల నైపుణ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. శిక్షణా సెషన్లు మరియు వర్క్షాప్లను నిర్వహించడం ద్వారా, డ్రగ్స్కు మించి హైపర్ టెన్షన్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి మరియు చికిత్స చేయడానికి అత్యాధునిక సాంకేతికతలు మరియు సాంకేతికతలపై వైద్య బృందాలు అప్‌డేట్ అయ్యేలా ప్రోగ్రామ్ నిర్ధారిస్తుంది. అదనంగా, రెండు సంస్థలు కమ్యూనిటీ ఎడ్యుకేషన్ ప్రయత్నాలపై సహకరిస్తాయి, రోగులు మరియు సంరక్షకులలో రక్తపోటు, దాని చికిత్స ఎంపికలు మరియు మెరుగైన ఆరోగ్య నిర్వహణ కోసం వ్యూహాల గురించి అవగాహన పెంచుతాయి.

ఈ సహకారంపై మెడ్‌ట్రానిక్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు వైస్ ప్రెసిడెంట్ మన్దీప్ సింగ్ కుమార్ మాట్లాడుతూ "భారతదేశంలో హైపర్ టెన్షన్ ఒక ప్రధాన ప్రజారోగ్య సవాలుగా కొనసాగుతోంది, ఇది స్ట్రోక్ మరియు కరోనరీ హార్ట్ డిసీజ్ సంబంధిత మరణాలకు గణనీయంగా దోహదం చేస్తుంది. నిరోధక రక్తపోటు చికిత్సలో, మరియు ఈ సహకారం ద్వారా, మేము కలిసి పని చేయడం ద్వారా అధునాతన శిక్షణ మరియు వనరులతో ఆరోగ్య సంరక్షణ నిపుణులను శక్తివంతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము, ఈ సంక్లిష్ట పరిస్థితి నిర్వహణలో రోగుల ఫలితాలను మెరుగుపరచడానికి మరియు కొత్త ప్రమాణాలను నెలకొల్పడానికి మేము కట్టుబడి ఉన్నామన్నారు.




## గ్లోబల్ లీడర్ వియానై సిస్టమ్స్‌తో టిసిఎస్ భాగస్వామ్యం

పాలో ఆల్టో I ముంబై 5:టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఐటి సేవలు, కన్సల్టింగ్ మరియు వ్యాపార పరిష్కారాలలో గ్లోబల్ లీడర్, వియానై సిస్టమ్స్‌తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది.

ఈ సహకారం ద్వారా, TCS కస్టమర్‌లు వియానై హిలా ప్లాట్‌ఫారమ్‌కు యాక్సెస్‌ను పొందుతారు - ఇది C-సూట్ ఎగ్జిక్యూటివ్‌లను వారి డేటా రిపోజిటరీ నుండి ప్రశ్నలు అడగడానికి మరియు నిజ సమయ అంతర్దృష్టులను పొందేందుకు వీలు కల్పించే తదుపరి తరం పరిష్కారం. అధునాతన డేటా అనలిటిక్స్‌తో సహజ భాషా పరస్పర చర్యలను కలపడం ద్వారా, లోతైన సాంకేతిక నైపుణ్యం అవసరం లేకుండానే వారి ఎంటర్ ప్రైజ్ డేటా యొక్క నిజమైన విలువను అన్‌లాక్ చేయడానికి ఫైనాన్స్, సప్లైచైన్ మరియు సేల్స్ లెవరేజ్జెన్ ఏఐకి సంబంధించిన నిర్ణయాధికారులకు హిలా సహాయపడుతుంది. ఆర్థిక సంస్థలు మరియు ఇతర కీలక రంగాల నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి టిసిఎస్ హిలా ప్లాట్‌ఫారమ్‌ను అనుకూలీకరించింది. ఈ అనుకూలీకరణలలో ఎంటర్ ప్రైజ్ సిస్టమ్‌లలో అతుకులు లేని ఏకీకరణ, పోస్ట్-డిప్లాయ్‌మెంట్ సపోర్ట్ మరియు టైలర్డ్ ఏఐ వలు ఉన్నాయి. అదనంగా, ఇతర పరిశ్రమల కోసం CRM, విక్రయాలు మరియు సరఫరా గొలుసు వంటి ప్రధాన వ్యాపార వర్టికల్స్‌కు సంభాషణ సామర్థ్యాన్ని తీసుకురావడానికి TCS హిలా ప్లాట్‌ఫారమ్‌ను ప్రభావితం చేస్తుంది.

TCS యొక్క చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, "డేటాను సహజంగా, తెలివిగా మరియు ప్రాప్యత చేయగలిగేలా చేయడంలో ఎంటర్ ప్రైజ్ నిర్ణయాధికారం యొక్క భవిష్యత్తు ఉంది. వియానై సిస్టమ్స్‌తో టిఇఎస్ భాగస్వామ్యం ఈ దృక్పథాన్ని జీవితానికి తీసుకువస్తుంది- సిఎక్స్‌ఓలను వారి డేటాతో నిమగ్నమై,జీఏఐ మరింతవేగంగా ముందుకు సాగడానికి వీలు కల్పిస్తుంది. వ్యాపార విధులు, నిజ-సమయ మేధస్సును అన్‌లాక్ చేయడానికి, సంక్లిష్టతను తగ్గించడానికి మరియు నిజమైన మానవ-కేంద్రీకృత మార్గంలో వృద్ధిని నడపడానికి మేము సంస్థలకు సహాయం చేస్తున్నాము." అని అన్నారు.

## అలెంబిక్ ఫార్మా కార్బమాజెపైన్ టాబ్లెట్స్‌కు ఆమోదం

ముంబై: అలెంబిక్ ఫార్మా లిమిటెడ్ దాని సంక్షిప్త న్యూ డ్రగ్ అప్లికేషన్ యుఎస్పి, 200 mg కార్బమాజెపైన్ టాబ్లెట్‌ల కోసం యుఎస్ ఫుడ్ & డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ నుండి తుది ఆమోదం పొందినట్లు ప్రకటించింది.

ఆమోదించబడిన అంగా అనేది నోవార్టిస్ ఫార్మాస్యూటికల్స్ కార్పొరేషన్ యొక్క రిఫరెన్స్ లిస్టెడ్ డ్రగ్ ప్రొడక్ట్ టెగ్రెటోల్ టాబ్లెట్స్, 200 ఎంజి కి చికిత్సాపరంగా సమానం.

కార్బమాజెపైన్ మాత్రలు యుఎస్‌పి, 200 ఎంజి యాంటీ కన్వల్సెంట్ డ్రగ్‌గా ఉపయోగించడానికి సూచించబడ్డాయి. ఇది నిజమైన ట్రిజెమినల్ న్యూరల్జియాతో సంబంధం ఉన్న నొప్పి చికిత్సలో కూడా సూచించబడుతుంది.

IQVIA ప్రకారం డిసెంబర్ 2024తో ముగిసే పన్నెండు నెలలకు కార్బమాజెపైన్ మాత్రలు యుఎస్ పి, 200 ఎంజి 2 మిలియన్ల యుఎస్ డాలర్ల మార్కెట్ పరిమాణాన్ని కలిగి ఉంది.

## యూరోపియన్ ఆటోమోటివ్ ఓఈఎంతో టాటా ఒప్పందం

బెంగళూరు : డిజైన్ మరియు టెక్నాలజీ సేవలలో ప్రపంచ అగ్రగామి అయిన టాటా ఎల్క్సీ, ప్రముఖ యూరోపియన్ ప్రధాన కార్యాలయం కలిగిన ఆటోమోటివ్ ఓఈఎంతో ఆ50 మిలియన్ విలువైన వ్యూహాత్మక బహుళ-సంవత్సరాల ఒప్పందాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక ఒప్పందం SDV, ఎలక్ట్రిఫికేషన్, బాడీ మరియు ఛాసిస్ డొమైన్ లలో ప్లాట్ ఫారమ్ మరియు అప్లికేషన్ డెవలప్ మెంట్ కోసం టాటా Elxsiని కీలకమైన ఇంజనీరింగ్ భాగస్వామిగా ఉంచింది.

ఈ సహకారంలో భాగంగా, టాటా ఎలక్సీ కస్టమర్ యొక్క సాఫ్ట్ వేర్ ప్లాట్ ఫారమ్ రోడ్ మ్యాప్ మరియు బ్రాండ్ అలైన్డ్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లకు మద్దతు ఇవ్వడానికి ప్రత్యేక గ్లోబల్ ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తుంది.

ఈ కేంద్రం యాజమాన్య ఆపరేటింగ్ సిస్టమ్, ఎలక్ట్రానిక్ ఆర్కిటెక్చర్ మరియు ఆటోమోటివ్ క్లౌడ్‌తో కూడిన ఏకీకృత టెక్నాలజీ స్టాక్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్రంగా ఉపయోగపడుతుంది. ఇవన్నీ కలిసి, బ్రాండ్‌లు మరియు ఉత్పత్తి శ్రేణులలో అధునాతన వాహనంలో సామర్థ్యాలు, అతుకులు లేని కనెక్టివిటీ మరియు సాఫ్ట్ వేర్ అప్ గ్రేడబిలిటీని అందిస్తాయి.

టాటా ఎల్క్సీ సీఈఓ & మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ రాఘవన్ మాట్లాడుతూ: "ప్రపంచంలోని ప్రముఖ ఆటోమోటివ్ మరియు మొబిలిటీ ప్రొవైడర్ లలో ఒకదానితో భాగస్వామ్యానికి మేము సంతోషిస్తున్నాము, స్కేలబుల్, సాఫ్ట్ వేర్-నేడ్ మొబిలిటీ వైపు వారి ప్రయాణంలో కీలక పాత్ర పోషిస్తున్నాము. ఈ నిశ్చితార్థం మా వ్యూహంలో ముఖ్యమైన దశను సూచిస్తుంది.

ఖచ్చితత్వం, స్కేలబిలిటీ మరియు షేర్డ్ అకౌంటబిలిటీతో గ్లోబల్ ప్రోగ్రామ్లను అందించడానికి మా కస్టమర్ వారి సాఫ్ట్ వేర్-నిర్వచించిన వాహన దృష్టిని అభివృద్ధి చేస్తున్నందున, ఆ దృష్టిని వాస్తవికతలోకి అనువదించడంలో మేము దీర్ఘకాలిక వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్నందుకు సంతోషిస్తున్నామన్నారు.

## 6వ ఎడిషన్ కోసం రిజిస్ట్రేషన్‌లను ప్రారంభించిన హెచ్‌సిఎల్




హెచ్‌సిఎల్ గ్రూప్, $13.8 బిలియన్ల యుఎస్ డాలర్ల గ్లోబల్ సమ్మేళనం, హెచ్‌సిఎల్ జిగ్సా ఆరవ ఎడిషన్ను ప్రకటించింది, ఇది పాఠశాల విద్యార్థుల కోసం భారతదేశం యొక్క అతిపెద్ద సమస్య-పరిష్కార మూల్యాంకన వేదిక. ఆవిష్కరణలు మరియు విశ్లేషణాత్మక నైపుణ్యాలను పెంపొందించడానికి రూపొందించబడిన, HCL Jigsaw సృజనాత్మక మరియు తార్కిక ఆలోచనల ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడానికి యువ మనస్సులను శక్తివంతం చేస్తూనే ఉంది. ఈ ప్లాట్‌ఫారమ్ 6 నుండి 9 తరగతుల్లోని పాఠశాల విద్యార్థులను పరిశోధన, విమర్శనాత్మక ఆలోచన మరియు కమ్యూనికేషన్‌తో సహా 21వ శతాబ్దపు కీలక నైపుణ్యాలపై అంచనా వేస్తుంది మరియు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి వాటిని వర్తింపజేయడంలో వారికి సహాయపడుతుంది.

ఆసక్తి గల విద్యార్థులు లేదా పాఠశాలలు పోటీలో పాల్గొనేందుకు www.hcljigsaw.com, జూలై 31వ తేదీలోపు నమోదు చేసుకోవచ్చు. హెచ్‌సిఎల్ ఇన్నోవేషన్ ల్యాబ్‌లలో నేర్చుకునే అవకాశాలతో సహా ఫైనలిస్టులకు మొత్తం 12 లక్షలకు పైగా బహుమతి పర్స్ అందించబడుతుంది.

హెచ్‌సిఎల్ గ్రూప్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ -హెడ్ రజత్ చందోలియా మాట్లాడుతూ, "హెచ్సిఎల్లో, డైనమిక్ ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి యువకులకు నైపుణ్యాలను సమకూర్చడం ద్వారా వారి సామర్థ్యాన్ని వెలికితీయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. సృష్టికర్తలు, మేము ఇప్పటివరకు అధిక భాగస్వామ్యాన్ని పొందాము మరియు తరగతి గదులు వాస్తవ ప్రపంచాన్ని కలుసుకునే వారి విద్యార్థుల సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడానికి మరిన్ని పాఠశాలలను ప్రేరేపించడానికి ఈ ఎడిషన్కు మేము సంతోషిస్తున్నామన్నారు.

## లగ్జరీ హై-రైజ్ ప్రాజెక్ట్ 'సిన్క్'ను ఆవిష్కరించిన రాఘవ



హైదరాబాద్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ రాఘవ తమ తాజా ప్రాజెక్ట్, సింక్ బై రాఘవను ప్రకటించింది. ఈ ప్రీమియం లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఉంది. హైదరాబాద్‌లో అత్యధిక డిమాండ్ కలిగిన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 7.19 ఎకరాల్లో విస్తరించి ఉన్న రాఘవ 'సిన్క్' ఐదు 61 అంతస్తుల టవర్లు కలిగి ఉంది, ఇవి అత్యున్నతమైన హై-ఎండ్ 4 బిహెచ్‌కె నివాసాలను అందిస్తాయి.

కొనుగోలుదారుల కోసం జాగ్రత్తగా రూపొందించబడిన ప్రతి ఇల్లు, లైటింగ్, భద్రత కోసం తెలివైన ఇంటి ఆటోమేషన్ ద్వారా విశాలమైన జీవనాన్ని అందిస్తుంది.

సిన్క్‌లోని ప్రతి రెసిడెన్షియల్ ఫ్లాట్ ప్రత్యేకంగా తీర్చిదిద్దిన సౌకర్యాల ను కలిగి ఉంటుంది. 'ది ఒయాసిస్' - పార్టీ ప్రాంగణాలు, వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్స్ మరియు పిల్లల కోసం ఆట స్థలాలను కలిగి ఉన్న బహుళ-అంచెల రెసిడెన్షియల్ ప్రాంగణం.

ఈ ప్రాజెక్ట్‌లో ప్రతి టవర్‌లో పికిల్ బాల్ కోర్టులు, పార్టీ డెక్ మరియు యోగా డెక్‌తో కూడిన స్కై లాంజ్ కూడా ఉంది. ఈ ప్రాజెక్ట్ ప్రముఖ వ్యాపార కేంద్రాలు,ప్రఖ్యాత విద్యా సంస్థలు, ఆసుపత్రులు మరియు విశ్రాంతి, వినోద గమ్యస్థానాలను సౌకర్యవం తమైన కనెక్టివిటీని అందిస్తుంది. ఇది ఉన్న ప్రాంతం శక్తివంతమైన పట్టణ కనెక్టివిటీ మరియు ప్రశాంతమైన, క్యూరేటెడ్ జీవనశైలి మధ్య పరిపూర్ణ సమతుల్యతను చాటుతుంది.

రాఘవ మేనేజింగ్ డైరెక్టర్ హర్ష రెడ్డి పొంగులేటి మాట్లాడుతూ, "సింక్ బై రాఘవ మరొక నివాస సముదాయం మాత్రమే కాదుబీ ఇది ఒక హై-ఎండ్ ఆర్కిటెక్చరల్ అద్భుతం, సూక్ష్మ అంశాల పట్ల కూడా అమిత శ్రద్ధ చూపుతూనే ప్రపంచ స్థాయి మెటీరీయల్స్‌తో రూపొందించబడింది. ఇది హైదరాబాద్ యొక్క పెరుగుతున్న స్కైలైన్‌కు మా నివాళి" అని అన్నారు.

## భారత గోదాంపై దాడి.. ఉగ్రవాదాన్ని సమర్థించుకునే చర్య: ఉక్రెయిన్

ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని భారతీయ ఔషధ కంపెనీ గోదాంపై ఇటీవల క్షిపణి దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడి తాము చేసినది కాదని, ఉక్రెయిన్ క్షిపణి పడి ఉండవచ్చని ఇటీవల భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం పేర్కొంది. దీనిపై తాజాగా న్యూఢిల్లీలోని ఉక్రెయిన్ ఎంబసీ స్పందించింది. 'ఉగ్రవాదాన్ని సమర్థించుకునే ఏ చర్య అయినా చట్టపరంగా ఆమోదయోగ్యం కాదు. ఒక సీనియర్ నేరస్థుడు తన నేరాలను ఎప్పటికీ ఒప్పుకోడు. రష్యా వాదనలో విశ్వసనీయత లేదు. ఉక్రెయిన్‌పై వైమానిక దాడుల ప్రణాళికలో భారత్‌లోని రష్యా రాయబార కార్యాలయం పాలుపంచుకున్నట్లు కనిపిస్తోంది. సుమీపై జరిగిన క్షిపణి దాడులు కూడా పొరపాటున జరిగిందని మాస్కో వాదిస్తోంది. దాన్ని యూఎస్ నమ్మేస్తోంది' అని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం పేర్కొంది. గోదాంపై దాడికి సంబంధించి కీవ్‌లోని ప్రాసిక్యూటర్ జనరల్ క్రిమినల్ కేసు నమోదు చేసిందని తెలిపింది.


కుసుమ్ అనే కంపెనీకి చెందిన ఫార్మా గిడ్డంగిపై ఇటీవల దాడి జరిగింది. అయితే, పుతిన్ సేనలు కావాలనే భారతీయ కంపెనీలను లక్ష్యంగా చేసుకుంటున్నాయని ఉక్రెయిన్ రాయబార కార్యాలయం ఆరోపించింది. పిల్లలు, వృద్ధుల కోసం ఔషధాలు నిల్వ చేసిన గోదాంలపై దాడులు చేస్తోందని విమర్శించింది.



భారత్‌తో స్నేహం ఉందని చెప్పే రష్యా, కావాలనే ఇలా దాడులు చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించింది. దీనిపై రష్యా రాయబార కార్యాలయం స్పందిస్తూ.. పౌరులను మానవ కవచాలుగా వాడుకొని నివాస ప్రాంతాల్లో వైమానిక రక్షణ వ్యవస్థలు, రాకెట్ లాంచర్లు, ఫిరంగులు సహా ఇతర సైనిక పరికరాలను మోహరించడం ఉక్రెయిన్ సైన్యానికి పరిపాటిగా మారిందని ఆరోపించింది. భారత్‌కు చెందిన ఆ ఫార్మా గోదాంపై రష్యన్ సాయుధ దళాలు దాడి చేయలేదని స్పష్టంచేసింది. అయితే, ఆ గోదాంపై ఉక్రెయిన్ క్షిపణి పడి ఉండవచ్చని పేర్కొంది.

# మస్క్‌తో మోడీ మాటా మంతి

- ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ - సాంకేతికత, ఆవిష్కరణల్లో సహకారంపై చర్చ
- ఇటీవలే స్టార్‌లింక్‌తో ఒప్పందం కుదుర్చుకున్న భారతీయ టెలికాం దిగ్గజాలు
- భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపైనా మాటలు
- భారత్‌లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు



న్యూఢిల్లీ : టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. 'ఇరువురం వివిధ అంశాలపై చర్చించు కున్నట్లు' ఎక్స్ వేదికగా ప్రధాని ట్వీట్ చేశారు. ఈ ఏడాది వాషింగ్టన్‌లో ఎలాన్ మస్క్‌తో చర్చించిన అంశాలు ప్రస్తావించినట్లు వెల్లడించారు. సాంకేతికత, ఆవిష్కరణల్లో సహకారంపై మస్క్‌తో మాట్లాడినట్లు చెప్పారు. అమెరికాతో భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కట్టుబడి ఉన్నామని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడైన తర్వాత ప్రధాని మోదీ వాషింగ్టన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఆ పర్యటనలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్తో పాటు, మస్క్‌తో కూడా మోదీ భేటీ అయ్యారు.

**సుంకాల వేళ కీలక పరిణామం**

ఒకవైపు అమెరికా విధిస్తున్న సుంకాలతో ప్రపంచదేశాల వాణిజ్యం తీవ్ర ఒడిదొడుకులను ఎదుర్కొంటోంది. మరోవైపు యూఎస్తో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడానికి ట్రంప్తో చర్చలు జరుపుతోంది. ఇదే సమయంలో మోదీ, ఎలాన్ మస్క్ మధ్య ఈ సంభాషణ జరిగింది. అమెరికాలో ట్రంప్ తర్వాత అత్యంత శక్తివంతమైన నాయకుడిగా ప్రస్తుతం ఎలాన్ మస్క్ ఉన్నారు. సుంకాల విషయంలో ఇతర దేశాలతో చర్చల కోసం ట్రంప్ ప్రభుత్వానికి మస్క్ మధ్యవర్తిగా ఉన్నారు. ట్రంప్ ప్రభుత్వానికి మస్క్ అత్యంత సన్నిహితంగా ఉన్న నేపథ్యంలో ఈ సంభాషణ కీలకంగా మారే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సంభాషణ తర్వాత భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం రెండు మూడు వారాల్లోపు ఖరారవుతుందని వైట్ హౌస్ కూడా భావిస్తోంది. ట్రంప్ ప్రభుత్వం భారత్పై 26 శాతం సుంకాలను విధించింది.

**భారత్‌లో స్టార్‌లింక్**

మస్క్ ఆధ్వర్యంలోని యాజమాన్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ ప్రొవైడర్ కంపెనీ స్టార్‌లింక్‌ను భారతదేశంలోకి ప్రవేశపెట్టాలని మస్క్ చాలా సంవత్సరాలుగా చూస్తున్నారు. ఇటీవలే భారతీయ టెలికాం దిగ్గజాలు స్టార్‌లింక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, స్టార్‌లింక్ కార్యకలాపాలు దేశంలో మొదలు కావడానికి భారత ప్రభుత్వం నుంచి ఇంకా అనుమతి పొందలేదు. మరోవైపు, మన దేశంలో స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు మస్క్‌కు చెందిన స్పేస్ఎక్స్‌తో ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో, సునీల్ భారతీ మిత్తల్కు చెందిన భారతీ ఎయిర్ టెల్ ఒప్పందం చేసుకున్నాయి. అయితే, స్టార్‌లింక్‌కు భారత్ ఇంకా అనుమతులు మంజూరు చేయలేదు. ఈ క్రమంలోనే ఆ సంస్థ ప్రతినిధుల బృందంతో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ ఇటీవల సమావేశమయ్యారు. స్టార్ లింక్కు ప్రస్తుతమున్న భాగస్వామ్యాలు, భారత్లో భవిష్యత్ పెట్టుబడులు ప్రణాళికపై చర్చలు జరిపారు.

## భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు





దిల్లీ: భారతీయ సంస్కృతి, వారసత్వానికి చరిత్రాత్మక గుర్తింపు లభించింది. భగవద్గీత, భరతముని రచించిన నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్‌లో చోటు లభించింది. ఈ విషయాన్ని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దీనిపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమని అన్నారు. "భారతీయ జ్ఞాన సంపద, కళాత్మక ప్రతిభను యావత్ ప్రపంచం గౌరవిస్తోంది. ఈ రచనలు మన దేశంపై ప్రపంచ దృక్పథానికి, మన జీవన విధానానికి పునాదులు. ఇప్పటివరకు మన దేశం నుంచి 14 శాసనాలు.. యునెస్కో రిజిస్టర్‌లో చోటు దక్కించుకున్నాయి" అని కేంద్రమంత్రి తన పోస్ట్‌లో వెల్లడించారు.

దీనిపై ప్రధాని మోదీ స్పందించారు. "ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయం. గీత, నాట్యశాస్త్రాన్ని యునెస్కో రిజిస్టర్‌లో చేర్చడం.. మన జ్ఞాన సంపద, సంస్కృతికి లభించిన ఘనమైన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా మన నాగరికత, ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాయి. ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని మోదీ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధరంగంలో సోదరులు, గురువులు, బంధు జనులందరినీ చూసి ధనుర్బాణాలు విడిచి చతికిల పడిపోయిన అర్జునుడికి శ్రీకృష్ణుడు చేసిన బోధ- భగవద్గీత. ఇందులో 18 అధ్యాయాలు ఉన్నాయి. మనుషులు ప్రవర్తించవలసిన తీరు, పారలౌకికాన్ని పొందే తెన్నూ రెండింటినీ శ్రీకృష్ణుడు బోధించాడు.

# యూఎస్‌లో అత్యధికంగా భారతీయ విద్యార్థుల వీసాలు రద్దు: కాంగ్రెస్



దిల్లీ: అమెరికాలోని విదేశీ విద్యార్థుల వీసాలను ట్రంప్ యంత్రాంగం పెద్ద మొత్తంలో రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు 327 వీసా రద్దు కేసులు తమకు అందినట్లు అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ తాజాగా ప్రకటన జారీ చేసింది. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన వ్యక్తంచేసింది. అమెరికా ప్రభుత్వం రద్దు చేసిన వీసాల్లో 50 శాతం భారతీయ విద్యార్థులవేనని ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జై శంకర్ అమెరికా దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్‌కు అందిన నివేదికల ప్రకారం ప్రభుత్వం రద్దు చేసిన 327 వీసాల్లో 50శాతం భారతీయులు ఉన్నారని.. అయితే వారి వీసా రద్దుకు సరైన కారణాలు పేర్కొనలేదని జైరాం రమేశ్ పేర్కొన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు.

నివేదిక ప్రకారం.. వీసాలు రద్దు చేసిన విద్యార్థుల్లో 50శాతం మంది భారత్‌కు చెందినవారు కాగా 14శాతం మంది చైనా దేశీయులు. తర్వాతి స్థానాల్లో దక్షిణ కొరియా, నేపాల్, బంగ్లాదేశ్ విద్యార్థులు ఉన్నారు. దీనిపై ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ మాట్లాడుతూ.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్టేట్, ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అంతర్జాతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకున్నాయని పేర్కొంది. ఈవిషయంపై భారత విదేశాంగ శాఖ నుంచి ఎటువంటి స్పందన లేదు. చట్టబద్ధమైన పత్రాలు లేని విద్యార్థులను దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. తాజాగా ట్రంప్ యంత్రాంగం పలు యూనివర్సిటీలలోని విద్యార్థుల వీసాలను రద్దు చేసింది. విదేశాంగ శాఖ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ విదేశీ విద్యార్థులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అకస్మాత్తుగా వీసాలు రద్దు చేయడంతో చదువులు కొనసాగించలేకపోతున్నామని.. తమ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. కాగా నిరసన కార్యక్రమాలలో పాల్గొనని వారి వీసాలు కూడా రద్దయినట్లు కళాశాలలు పేర్కొంటున్నాయి. వీసాల రద్దుకు అధికారులు సరైన కారణాలు కూడా తెలియజేయట్లేదని విద్యార్థులు వాపోయారు.

## రష్యాకు ఆయుధాలు.. జెలెన్‌స్కీ ఆరోపణలు అవాస్తవం: చైనా





రష్యాకు చైనా ఆయుధాలు, మందుగుండు సామగ్రి సమకూరుస్తోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపణలు చేశారు. వీటిని చైనా తోసిపుచ్చింది. యుద్ధం ముగియాలని తాము బలంగా కోరుకుంటున్నామని, త్వరగా శాంతి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు చైనా విదేశాంగశాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై గత మూడేళ్లుగా యుద్ధం జరుగుతున్న వేళ రష్యాతో చైనా ఆర్థికంగా బలమైన సంబంధాలు కొనసాగిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఓ ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ చైనాపై తీవ్ర ఆరోపణలు చేశారు. మాస్కోకు ఆయుధాలు, మందుగుండు సామగ్రిని చైనా సమకూరుస్తోందని నేరుగా ఆరోపించారు. అదే సమయంలో రష్యా భూభాగంలో ఆయుధాలు కూడా తయారు చేస్తోందన్నారు. ఇలా బీజింగ్‌పై జెలెన్‌స్కీ బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం ఇదే తొలిసారి. దీనిపై చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ స్పందిస్తూ.. ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై చైనా వైఖరి స్పష్టంగా ఉందన్నారు. నిరాధార, రాజకీయ ఉద్దేశాలను వ్యతిరేకిస్తున్నామని, రష్యా దిగుమతి చేసుకుంటున్న ఆయుధాల్లో ఎక్కువగా అమెరికా, పాశ్చాత్య దేశాలవేనని ఉక్రెయిన్ బహిరంగంగా చెప్పిందన్నారు. తాము ఎవరికీ మారణాయుధాలను సరఫరా చేయలేదన్నారు. యుద్ధం ముగియాలని కోరుకుంటున్నామని, కాల్పుల విరమణను ప్రోత్సహించడంతోపాటు శాంతి చర్చలకు సహకారం అందించేందుకు చైనా కట్టుబడి ఉందన్నారు.

# లొంగిపోయిన 33 మంది నక్సల్స్



మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక గిరిజనలపై జరిగిన దురాగతాలపై విసిగిపోయి లొంగిపోతున్నట్టు వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫో పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'నియాద్ నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకానికి వీరంతా ఆకర్షితులైనట్టు చెప్పారు.

సుక్మా: వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలైట్లను తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గురువారం మరోమారు ప్రకటించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 33 మంది నక్సలైట్లు శుక్రవారంనాడు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్‌పై రూ.49 లక్షల రివార్డు ఉంది. తాజాగా లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలతో సహా 22 మంది సీనియర్ పోలీసులు అధికారులు, సీఆర్‌పీఎఫ్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత మరో 11 మంది పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నారు.

మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక గిరిజనలపై జరిగిన దురాగతాలపై విసిగిపోయి లొంగిపోతున్నట్టు వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫో పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'నియాద్ నెల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకానికి వీరంతా ఆకర్షితులైనట్టు చెప్పారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు మిలటరీ డిప్యూటీ కమాండర్ ముచాకి జోగా, స్క్వాడ్ సభ్యురాలైన ఆయన భార్య ముచాకి జోగి ఉన్నారని తెలిపారు. వరిలో రూ.8 లక్షల అవార్డు ఉందన్నారు. మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యులు దేవే, దుధి బుధ్రాలపై ఒక్కక్కరిపై రూ.5 లక్షల రివార్డు, మరో ఏడుగురిపై రూ.2 లక్షలు రివార్డు ఉందని తెలిపారు.

లొంగిపోయిన మరికొందరికి భద్రతా బలగాలపై దాడుల్లో ప్రమేయం ఉందని చెప్పారు. కాగా, నక్సల్స్ లొంగుబాటులో జిల్లా పోలీసులు, జిల్లా రిజర్వ్ గార్డులు, సీఆర్‌పీఎఫ్, దాని అనుబంధ విభాగం కోబ్రా కీలక పాత్ర వహించారు.

## కర్ణాటకలో రోహిత్ వేముల చట్టం చేయాలి: రాహుల్ గాంధీ



దిల్లీ: విద్యావ్యవస్థలో నేటికీ బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కొంటున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళిత విద్యార్థులెవరూ అటువంటి వివక్షను ఎదుర్కో కుండా ఉండాలంటే 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి.. అమలు చేయాలని కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాశారు. నేటికి కూడా మన విద్యావ్యవస్థలో దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థులు ఇటువంటి వివక్షను ఎదుర్కోవడం సిగ్గుచేటని రాహుల్ పేర్కొన్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేడ్కర్ జీవితంలో ఎదుర్కొన్న కుల వివక్ష గురించి ఈ లేఖలో రాసుకొచ్చారు. వెనుకబడిన వర్గాల బిడ్డగా అంబేడ్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను నమ్ముతున్నట్లు రాహుల్ పేర్కొన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్షతో రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి మంచి భవిష్యత్తు ఉన్న ఎందరో యువకులు ప్రాణాలు కోల్పోయారని..ఇకనైనా ఇటువంటి హత్యలకు ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని రాహుల్ అన్నారు. 2016 జనవరి 17న హెచ్‌సీయూ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడు. యూనివర్సిటీ అధికారులు, ఇతర విద్యార్థి సంఘాల వేధింపుల కారణంగానే రోహిత్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని దళిత సంఘాలు దేశ వ్యాప్తంగా ఉద్యమించాయి. విద్యాసంస్థల్లో దళిత విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం రోహిత్ చట్టం రూపొందించాలని డిమాండ్ చేశారు. అతడు ఆత్మహత్య చేసుకున్న ఎనిమిదేళ్ల తర్వాత మృతుడి తల్లి విజ్ఞప్తి మేరకు తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసుపై పునర్విచారణ ప్రారంభించింది.

# యుద్ధం ముగించలేకపోతే.. అమెరికా ఇక పట్టించుకోదు: ఉక్రెయిన్‌కు హెచ్చరికలు



ఉక్రెయిన్: ఉక్రెయిన్ యుద్ధం ముగించడం సాధ్యంకాని పక్షంలో.. చర్చల ప్రయత్నాలు ఆపేసి అమెరికా తన దారి తాను చూసుకుంటుందని ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో తేల్చి చెప్పారు. తాజాగా పశ్చిమాసియాకు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌తో కలిసి ఆయన ఐరోపా, ఉక్రెయిన్ నాయకులతో భేటీ అయ్యారు. ఈసందర్భంగా రూబియో ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇది మా యుద్ధం కాదు. మేము మొదలుపెట్టలేదు. గత మూడేళ్ల నుంచి ఉక్రెయిన్‌కు అమెరికా సాయం చేస్తోంది. ఇక దానిని కూడా ముగించాలని మేము భావిస్తున్నాం. ఎందుకంటే.. ఇది మా యుద్ధం కాదు. అధ్యక్షుడు ట్రంప్ దాదాపు 87 రోజులపాటు అత్యున్నత స్థాయిలో ఈ యుద్ధానికి ఓ ముగింపు తెచ్చేందుకు యత్నించారు. ఇక ఈ యుద్ధానికి ముగింపు సాధ్యమా.. కాదా అన్న విషయం మేము తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అందుకే ఇరుపక్షాలతో చర్చలు జరుపుతున్నాం" అని రూబియో చెప్పారు.

ఇరుపక్షాల మధ్య సంధి కుదిర్చేందుకు ట్రంప్ ఆసక్తిగా ఉన్నా.. ఆయనకు ప్రపంచంలో ఇతర ప్రాధాన్యాలు కూడా ఉన్నాయని రూబియో వివరించారు. దీనిలో పురోగతి కనిపించకపోతే ఆయన దీనిని వదిలేసి ముందడుగు వేస్తారన్నారు. ఇక వారాలు, నెలలపాటు అమెరికా దీనికోసం ప్రయత్నిస్తుందదన్నారు. తాజాగా ఐరోపా నేతలతో భేటీ సందర్భంగా ఉక్రెయిన్ శాంతి ఒప్పందంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి తొందరలోనే ఇది సాకారం కావచ్చని పేర్కొన్నారు.

అమెరికా ఓ శాంతిఒప్పందం ముసాయిదా తయారుచేసి ఐరోపా నేతలకు వెల్లడించింది. వారినుంచి సానుకూల స్పందనలు వచ్చినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది. ఇక దీనినే మార్కో రూబియో రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్‌కు వెల్లడించారు. మరోవైపు వచ్చే గురువారం ఉక్రెయిన్‌తో ఖనిజాల ఒప్పందం చేసుకోనున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

"మా అమెరికన్ భాగస్వాములతో మెమోరాండం ఆఫ్ ఇంటెంట్‌పై సంతకం చేసినట్లు ప్రకటించడానికి సంతోషిస్తున్నాం. ఈ ఒప్పందం ఇరుదేశాల ఆర్థిక భాగస్వామ్యం, దేశ పునర్నిర్మాణం, మౌలిక సదుపాయాల ఆధునికీకరణ, వ్యాపారాలలో మద్దతు, కొత్త ఆర్థిక అవకాశాల సృష్టికి పెట్టుబడులు వంటి వాటికి ఉపయోగపడుతుందని భావిస్తున్నాం" అని ఉక్రెయిన్ ఆర్థిక మంత్రి ఓ ప్రకటనలో ధ్రువీకరించారు.

# దిల్లీ పరిపాలనకు తమిళనాడు తలొగ్గదు: స్టాలిన్



తమిళనాడులో 2026లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ స్పందించారు. దిల్లీ పరిపాలనకు లొంగని ప్రత్యేకత తమిళనాడుకు ఉందని.. భాషా వివాదం నేపథ్యంలో ఇప్పటికే ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామన్నారు.

ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను ఏర్పాటు చేయడం ఇక్కడ కుదరదని వ్యాఖ్యానించారు. 2026 ఎన్నికల్లో కూడా తమ పార్టీనే అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

తమిళనాడుకు నీట్ నుంచి మినహాయింపు ఇస్తామని.. త్రిభాషా సూత్రాన్ని అమలు చేయబోమని అమిత్ షా హామీ ఇవ్వగలరా అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ (పార్లమెంటరీ ఎన్నికల్లో)తో సీట్లను తగ్గించమని చెప్పగలరా అని నిలదీశారు. ఇటీవల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమిళనాడు ప్రజలను కించపరిచేలా మాట్లాడారని.. అమిత్‌షా సైతం అదే విధమైన వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారమే కేంద్రం, రాష్ట్రాలు ఏర్పాటయ్యాయని.. ఎవరూ ఎవరికి సబార్డినేట్ కాదని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పేర్కొన్నారని పునరుద్ఘాటించారు.

వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా అన్నాడీఎంకేతో కలిసి పోటీ చేయనుంది. 2026లో తమిళనాట అధికారంలోకి వస్తామని భాజపా అగ్రనేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాగా.. జాతీయ విద్యలో త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ మొదలైన విషయాలపై తమిళనాడు ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో తీవ్రంగా తలపడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్టాలిన్ ప్రభుత్వం.. కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై విస్తృతంగా పోరాటం చేస్తోంది. దీని కోసం ఇటీవల ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రాల స్వయం సాధికారత కోసం అత్యున్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఈ కమిటీ పని చేస్తుందని తెలిపారు. రాష్ట్రాల చట్టబద్ధ హక్కులను పరిరక్షించడంతోపాటు కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగుపరచడమే ఈ కమిటీ లక్ష్యమని స్టాలిన్ వివరించారు.

## యూఎస్ ఉద్యోగులపై వివక్ష ఆరోపణలు

- తీవ్రంగా ఖండించిన టీసీఎస్
- టీసీఎస్‌లో వివాదంపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ విచారణ




దిగ్గజ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌పై పెద్ద ఎత్తున ఆరోపణలువచ్చాయి. ముఖ్యంగా 40 ఏళ్లకు పైబడిన దక్షిణాసియాయేతర మాజీఉద్యోగులు టీసీఎస్ తీరుపై పక్షపాతంగా లే ఆఫ్‌లు అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. హెచ్1 బీ వీసా కలిగిన భారతీయ ఎంప్లాయిస్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కాగా, ఈ ఆరోపణల్ని టీసీఎస్ తీవ్రంగా ఖండించింది. ఈ మాటల్లో వాస్తవం లేదని కేవలం తప్పుడు ఆరోపణలు మాత్రమే అని పేర్కొన్నారు. తాము అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తున్నామని టాటా కన్సల్టెన్సీ వెల్లడించింది. కాగా, ఈ వివాదంపై అమెరికాలో సమాన ఉపాధి అవకాశాల కమిషన్ విచారణ కొనసాగిస్తుంది. కాగా, గతంలో బ్రిటన్‌లో ముగ్గురు టీసీఎస్ ఉద్యోగులు వయసు, జాతీయత ఆధారంగా వివక్షకు గురైనట్లు ది గార్డియన్ నివేదించింది. ఇదిలాఉండగా.. ఇప్పటికే ఫలితాలను ప్రకటించిన టీసీఎస్.. అమెరికా కార్యకలాపాల నుంచి వచ్చే ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 5.3 శాతం పెరిగి రూ.64,479 కోట్లకు చేరుకుంది. నాలుగో త్రైమాసికంలో ఉద్యోగుల తొలగింపు రేటు 13 శాతం నుంచి 13.3 శాతం పెరిగింది. యూఎస్ టారిఫ్‌ల కారణంగా వరల్డ్ వైడ్ గా తలెత్తిన అనిశ్చితితో 6.07 లక్షల మంది ఉద్యోగులకు వార్షిక వేతన పెంపును వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# బెంగాల్‌లో ఆందోళనలపై బంగ్లా వ్యాఖ్యలు.. తోసిపుచ్చిన భారత్



వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనలకు దిగిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనలపై బంగ్లాదేశ్‌కు చెందిన ఒక అధికారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా భారత విదేశాంగ శాఖ స్పందించింది. అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడానికి బదులు బంగ్లా తమ దేశంలోని మైనార్టీల హక్కులను కాపాడటంపై దృష్టి సారించాలని విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ హితవు పలికారు. విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నకు ఆయన ఈవిధంగా బదులిచ్చారు.

బెంగాల్‌లోని పరిస్థితులపై బంగ్లాదేశ్ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం ఇటీవల మాట్లాడారు. భారత్‌లోని మైనారిటీలను రక్షించేందుకు అక్కడి కేంద్రంతో పాటు పశ్చిమ్ బెంగాల్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపైన తాజాగా జైస్వాల్ స్పందిస్తూ.. 'పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఘటనలకు సంబంధించి బంగ్లా అధికారులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. వారి వ్యాఖ్యలు అర్థరహితమైనవి. ఆ దేశంలోని మైనారిటీలపై జరుగుతున్న హింస గురించి భారత్ తన ఆందోళనను తెలుపుతోంది. ఈక్రమంలో వారు తిరిగి మాపై ఇలాంటి నిందలు వేయడం మానుకోవాలి. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి బదులు వారు తమ సొంత దేశంలో మైనారిటీల హక్కులను కాపాడటంపై దృష్టిసారిస్తే మంచిది' అని పేర్కొన్నారు.

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.

ఈ క్రమంలోనే ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పుపెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసం చోటుచేసుకుంది. దీంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోగా.. 200 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు.

దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మాట్లాడుతూ.. ఈ చట్టాన్ని బెంగాల్‌లో అమలుచేయబోమని పునరుద్ఘాటించారు. అయితే ఈ హింసలో ఉగ్రసంస్థల హస్తం ఉందని, వారే యువకులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేస్తున్నారని ఇంటెలిజెన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి.



# బాబోయ్ బంగారం..

## ఇక కొనలేమండోయ్..!

## ఈ ఏడాది చివరి నాటికి లక్ష దాటి.. భారీగా పెరిగే ఛాన్స్..!!

***అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ సహా ప్రపంచ దేశాలపై పరస్పర సుంకాల విధానాన్ని అమలు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ టారిఫ్ల ప్రకటనతో గత కొంతకాలంగా అస్థిరతతో ఊగిసలాడుతున్న స్టాక్ మార్కెట్లు ఇప్పుడు మరింత ఒడుదొడుకులకు గురవుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో సురక్షిత పెట్టుబడిగా బంగారం వైపు పెట్టుబడిదారుల దృష్టి మళ్లడంతో, దేశీయ బులియన్ మార్కెట్లో పసిడి ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ప్రస్తుతం 10 గ్రాముల (తులం) 24 క్యారెట్ల బంగారం ధర రూ. 90,000 దాటి, కొన్ని ప్రాంతాల్లో రూ. 94,000 స్థాయిని కూడా అధిగమించింది. ఈ టారిఫ్ల దెబ్బతో రానున్న రోజుల్లో బంగారం ధర రూ. లక్ష మార్క్ దాటుతుందా అనే చర్చ జోరందుకుంది. మరిన్ని వివరాలలోకి వెళితే....***

### అయినా తగ్గేదేలే...

బంగారం ధరలు ఊహించని విధంగా కొత్త రికార్డులను దాటి దూసుకెళుతున్నప్పటికీ, దేశీయంగా డిమాండ్ ఏ మాత్రం తగ్గడంలేదు. తాజాగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాలు దీన్ని స్పష్టం చేస్తున్నాయి. శుక్రవారం విడుదలైన డేటా ప్రకారం.. దేశంలో గత నెల బంగారం దిగుమతులు ఏకంగా 192.13 శాతం పెరిగి 4.47 బిలియన్ డాలర్ల(రూ. 38.16 వేల కోట్ల)కు చేరుకున్నాయి. మొత్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-మార్చి మధ్య 27.27 శాతం వృద్ధితో 58 బిలియన్ డాలర (రూ. 4.95 లక్షల కోట్ల) విలువైన పసిడి దిగుమతులు జరిగాయి. అంతకు ముందు 2023-24లో రూ. 3.88 లక్షల కోట్ల దిగుమతులు నమోదయ్యాయి. అంతర్జాతీయ నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, ఇటీవల పెరిగిన వాణిజ్య యుద్ధ భయాలు, సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్ల కారణంగా సురక్షితమైన పెట్టుబడిగా బంగారంపై పెట్టుబడిదారులు ఎక్కువ విశ్వాసం పెంచుకున్నారు. ఈ కారణంగానే బంగారం దిగుమతులు గణనీయంగా పెరిగాయి.



బంగారం..బంగారమే...! ఎల్లో మెటల్ని మించిన ఖనిజం లేదు. ఇప్పుడు మీ చేతిలో డబ్బులు ఉంటే వెంటనే బంగారం దుకాణానికి వెళ్లి.. ఎంత బంగారం వస్తే అంత కొనేయండి. ఎందుకంటే రానున్న రోజుల్లో బంగారం ధర లక్ష దాటిపోతుంది. ఇది మేము చెబుతున్న విషయం కాదు. ప్రపంచ మార్కెట్ పరిస్థితులు చెబుతున్న విషయం. ఇక గోల్డ్మన్ శాక్స్ అనే రీసెర్చ్ కంపెనీ చెబుతున్న లెక్కలు చూస్తే, దిమ్మదిరిగి మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే. బంగారం ధరలు కొత్త రికార్డులను అధిగమిస్తూ దూసుకెళ్తూనే ఉంది. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్లో కూడా పసిడి ధరలు భగ్గుమంటున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం సాయంత్రం తర్వాత రూ. 1,850 పెరిగిన స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం రూ. 98,251 ఆల్టైమ్ గరిష్ఠానికి చేరింది. దీంతో బంగారం ధరలు తొలిసారిగా 98 వేల మార్కును అధిగమించాయి. అమెరికా, చైనా మధ్య ముదురుతున్న వాణిజ్య యుద్ధం కారణంగా చాలామంది సురక్షితమైన పెట్టుబడి సాధనంగా బంగారాన్ని ఎంచుకుంటున్నారు. దీని ఫలితంగానే బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి.

**లకారానికి మూడంటే మూడు అడుగుల దూరంలో**

లకారానికి మూడంటే మూడు అడుగుల దూరంలో ఉంది బంగారం. అది గట్టిగా పరుగులు పెడితే ఒక్క రోజులో లక్ష రూపాయలను దాటేసేలా ఉంది. గోల్డ్ రేట్లు తగ్గొచ్చని చెప్పిన అంచనాలను తల్లకిందులు చేసి మరీ పదండి ముందుకు అంటోంది పసిడి. బంగారం ధరలపై గోల్డ్మన్ శాక్స్ ఇచ్చిన అంచనాలు చూస్తుంటే గుండె జారి గల్లంతవ్వాల్సిందే. ఇండియన్ మార్కెట్లోనే కాదు.. ఇంటర్నేషల్ మార్కెట్లో సైతం బంగారం హైరేట్ ర్యాలీ ఇంకా కంటిన్యూ అవుతుందని గోల్డ్మన్ శాక్స్ అనే రీసెర్చ్ కంపెనీ నివేదిక చెబుతోంది.

లక్ష కాదు.. లక్షా పాతిక ఇది పక్కా అంటుంది గోల్డ్మన్ శాక్స్ అనే కంపెనీ రిపోర్ట్. ఈ ఏడాది చివరినాటికి పసిడి ధర రూ.1.25లక్షలు చేరే చాన్స్ ఉందని గోల్డ్మన్ శాక్స్ అనే కంపెనీ నిపుణులు చెబుతున్నారు. బంగారం ధరలపై ఈ ఏడాదిలో ఇప్పటిదాకా గోల్డ్మన్ శాక్స్ తమ అంచనాలను మూడుసార్లు సవరించింది. తొలుత ఔన్స్ 3వేల 300 డాలర్లుగా, ఆ తర్వాత 3వేల 700 డాలర్లుగా, ఇప్పుడు 4వేల 500 డాలర్లు అని చెబుతుంది. ఈ లెక్కన మనదేశంలో బంగారం ధర లక్షా 25వేల రూపాయలకు చేరవచ్చని చెబుతున్నారు.

**అసలు గోల్డ్మన్ శాక్స్ అంటే ఏంటి?**

ఈ సంస్థ ఇచ్చిన, ఇస్తోన్న అంచనాలకు ఎందుకింత ప్రాధాన్యం..? అంటే ఆర్థిక సేవలు అందిస్తూ, ఫైనాన్షియల్ రీసెర్చ్లో సుదీర్ఘ అనుభవం ఉన్న సంస్థ ఇది. 1869లో న్యూయార్క్లో సేవలు ప్రారంభించిన గోల్డ్మన్ శాక్స్ ఇచ్చే నివేదికలకు, వేసే అంచనాలకు చాలా ప్రాధాన్యం ఉంది. 20 ఏళ్లలో బంగారంపై 9సార్లు గోల్డ్మన్ శాక్స్ నివేదికలు ఇచ్చింది. ఆ రిపోర్ట్స్ చెప్పినట్లు 8 సార్లు బంగారం ధరలు పెరిగాయి. మరి తొమ్మిదో నివేదిక ఊహించినట్లే గోల్డ్ పెరుగుతుందా..? అన్న ఉత్కంఠ నెలకొంది.

అసలు బంగారం ధరలు పెరగడానికి కారణం ట్రంప్ వేస్తున్న సుంకాలే. వేలంపాట రేటు పెరిగినట్లు సుంకాలు పెరుగుతున్నాయి. రెండు ప్రపంచయుద్ధాలను చూసిన ప్రపంచం- ఇలాంటి వాణిజ్యయుద్ధాన్ని మాత్రం చూడలేదు. ఇలాంటి సుంకాల మోతను చూడలేదు. వాణిజ్య యుద్ధం ముదిరితే బంగారం ధరలు ఆకాశమే హద్దుగా దూసుకుపోవచ్చన్న అభిప్రాయాలు ఎప్పట్నుంచో వినిపిస్తున్నాయి. గోల్డ్మన్ శాక్స్ కూడా ఇప్పుడిదే చెబుతుంది. ఇప్పటికే గోల్డ్ రేట్లు లక్షకు చేరువైన నేపథ్యంలో ఈ అంచనా అత్యంత ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

| | |
|---|---|
| 2025 | రూ 96వేల830 |
| 2024 | రూ 78వేల245 |
| 2023 | రూ 63వేల203 |
| 2022 | రూ 55 వేల017 |
| 2021 | రూ 48వేల099 |
| 2020 | రూ 50వేల151 |
| 2019 | రూ 39వేల108 |
| 2018 | రూ 31వేల391 |
| 2017 | రూ 29వేల156 |
| 2016 | రూ 27వేల445 |
| 2015 | రూ 24వేల931 |



భారతీయులు బంగారాన్ని బాగా ఇష్టపడతారు. ఆభరణాలకోసం కొనుగోలు చేస్తే.. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారు. అందువల్ల బంగారానికి విపరీతమైన డిమాండ్ పెరిగింది. బంగారం దిగుమతిలో భారత్ రెండో అతిపెద్ద బంగారం దిగుమతిదారుగా ఉంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల పసిడి పది గ్రాములు రూ. 97,760గా ఉంది. ఆభరణల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం రూ. 88,150గా ఉంది. వెండి కిలో రూ. 1,10,000 వద్దకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలో సైతం బంగారం ధరలు కొత్త రికార్డులను దాటేస్తున్నాయి. బుధవారం గ్లోబల్ మార్కెట్లలో స్పాట్ గోల్డ్ ఔన్స్ 3,318 డాలర్లకు చేరింది. దీంతో తొలిసారి బంగారం 3,300 మార్కును అధిగమించింది. ఇది గడిచిన ఏడాది కాలంలో 40 శాతం పెరిగింది. యూఎస్ వాణిజ్య విధానాలపై అనిశ్చితి, క్షీణిస్తున్న అమెరికా డాలర్ విలువ, సురక్షితమైన పెట్టుబడులకు డిమాండ్ కారణంగానే ఇంత వేగవంతమైన పెరుగుదల ఉందని మార్కెట్ వర్గాలు వెల్లడించాయి. ఇక బంగారం ధరలు గత పదేళ్లలో ఎలా ఉన్నాయి.. ప్రతి యేటా ఎలా పెరుగుతూ వచ్చాయనేది పరిశీలిస్తే.. గత పదేళ్లలో బంగారం ధర దాదాపు రూ. 60వేలు పెరిగింది. అంటే సంవత్సరానికి సుమారుగా 7వేలు పెరిగింది. 2015లో 24వేల 931 రూపాయలున్న బంగారం ధర రూ. 2025 మార్చి1నాటికి 86వేల830లకు చేరింది. 2001నుంచి 2014 మధ్య కాలంలో బంగారం ధలు ఇంతలా పెరగలేదు. పదిహేనేళ్లలో 20వేలు అంటే సంవత్సరానికి వెయ్యి మాత్రమే పెరిగింది.

**బంగారం ధరల పెరుగుదలకు కారణాలు**

ఈ ఏడాది జనవరి 1న రూ. 79,390 గా ఉన్న 24 క్యారెట్ల.. 10 గ్రాముల బంగారం ధర ఇప్పటివరకు 18 శాతం పెరిగి రూ. 94,000 స్థాయిని తాకింది. గత 30 రోజుల్లోనే 7 శాతం మేర పెరగడం గమనార్హం. ఈ పెరుగుదలకు ట్రంప్ సుంకాలతో పాటు రూపాయి విలువ క్షీణత, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళ్లు కారణాలుగా ఉన్నాయి. భారత్లో దిగుమతి సుంకాలు (6 శాతం, )వివాహ సీజన్ డిమాండ్ కూడా ధరలను పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో తులం గోల్డ్ రేటు త్వరలో రూ. లక్షకు చేరుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. దీనిపై పలువురు నిపుణులు తమ అభిప్రాయాల్ని వెల్లడించారు.

**త్వరలో రూ. లక్ష మార్కు**

గడిచిన వారం రోజులుగా పెరుగుతున్న బంగారం తాజాగా రూ. 98 వేల మైలురాయిని కూడా దాటింది. ఈ క్రమంలో ట్రాంప్ టారిఫ్ కారణంగా ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న వాణిజ్య భయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు ధరలను మరింత పెంచవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ఇదే సమయంలో వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం కొనుగోళ్లను కొనసాగించడం కూడా ధరల పెరుగుదలను ప్రభావితం చేస్తున్నాయి. వీటితో పాటు అమెరికా ఫెడ్ మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. ఫలితంగా మరికొద్దిరోజుల్లో బంగారం రూ. లక్ష చేరుకుంటుందని అంచనా.





### ట్రంప్ సుంకాలు..

భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే ఉత్పత్తులపై 26 శాతం వరకు అమెరికా ప్రభుత్వం.. పన్ను విధించనుంది. దీనితో భారత సీఫుడ్, టెక్స్టైల్, ఫార్మా వంటి రంగాలు దెబ్బతినే అవకాశం ఉంది. ఈ అనిశ్చితి స్టాక్ మార్కెట్లలో కనిపిస్తోంది. గురువారం ట్రేడింగ్లో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు గణనీయంగా పడిపోయాయి. అదే సమయంలో, ఆర్థిక అస్థిరత నుంచి రక్షణ కోసం బంగారం డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్సు ధర ఇంట్రాడేలో 3,132.53 డాలర్లకు చేరగా, యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ 0.4 శాతం పెరిగి 3,164.20 డాలర్ల వద్ద నమోదైంది. మరోవైపు కిందటి రోజు ఇది 3160 డాలర్లపైకి చేరి ఆల్ టైమ్ గరిష్టాన్ని కూడా తాకింది.



### బంగారు మార్కెటు ప్రభావితం చేసే అంశాలు



**సరఫరా ,డిమాండ్:**
మైనింగ్ ఉత్పత్తి మార్పులు, రీసైక్లింగ్,పారిశ్రామిక వినియోగం
సెంట్రల్ బ్యాంక్ విధానాలు: సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు లేదా అమ్మకాలు, ద్రవ్య విధానాలు ,వడ్డీ రేటు చర్యలు

**ద్రవ్యోల్బణం,ప్రతి ద్రవ్యోల్బణం:** కరెన్సీ తరుగుదల సమయంలో బంగారం పెరుగుతుంది కాబట్టి దానిని ద్రవ్యోల్బణ హెడ్జ్ కూడా చూస్తారు.

**రూపాయి విలువ:** అమెరికా డాలర్తో పోలిస్తే పెద్ద కరెన్సీల బలంలో మార్పులు

**భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు**: పొలిటికల్ క్రైసిస్, వివాదాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం డిమాండ్ ను పెంచుతాయి.

వడ్డీ రేట్లు: వడ్డీ రేటు మార్పులు బంగారం నిల్వ అవకాశాల ఖర్చును ప్రభావితం చేస్తాయి. అందువల్ల ఇన్వెస్టర్ల డిమాండ్ను ప్రభావితం చేస్తాయి.మార్కెట్ సెంటిమెంట్ ,స్పెక్యులేషన్: పెట్టుబడిదారుల సెంటిమెంట్ ,స్పెక్యులేటివ్ చర్యలు స్వల్పకాలంలో బంగారం ధరలను గణనీయంగా పెరుగుతాయి.

# రిలీజ్ ప్లాన్ సెట్టయినట్లేనా?



పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ చేయబోయే అత్యంత భారీ ప్రాజెక్ట్ అల్లుఅర్జున్22. స్టార్ డైరెక్టర్ అట్లీతో రూపొందు తున్న ఈ సినిమాపై అంచనాలు గట్టిగానే ఉన్నాయి. జవాన్ తర్వాత అట్లీతో పని చేయడానికి సిద్ధమైన బన్నీకి ఇది పూర్తిగా ఓ కొత్త ప్రయోగం. మాస్ యాక్షన్ ఎమోషన్స్‌తో పాటు విభిన్నమైన స్క్రీన్‌ప్లేతో రూపొందబోతున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ వీడియోకు రికార్డు స్థాయిలో వ్యూస్ రావడం గమనార్హం. ఈ ప్రాజెక్ట్‌ను సన్ పిక్చర్స్ నిర్మించగా, సినిమాకు సంబంధించిన స్టైలిష్ ఎనౌన్స్ మెంట్ వీడియో అందరినీ ఆకట్టుకుంది. ఇందులో అల్లు అర్జున్ యాక్షన్ మూడ్, అట్లీ హాలీవుడ్ ప్యాటర్న్ అన్నీ క్లారిటీగా కనిపించాయి. బన్నీ అభిమానులే కాదు, ఇండస్ట్రీ మొత్తం ఈ కాంబినేషన్‌కి ఎదురుచూస్తున్నట్టే ఉంది. ఒకవైపు పాన్ వరల్డ్ రేంజ్ ప్రాజెక్టుగా దీన్ని తీర్చిదిద్దేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తుండగా, మరోవైపు ఈ ప్రాజెక్ట్‌పై ఎన్నో చర్చలు కొనసాగుతున్నాయి. తాజాగా ఫిల్మ్ సర్కిల్స్‌లో వినిపిస్తున్న బజ్ ప్రకారం, అల్లుఅర్జున్22 సినిమాను 2026 డిసెంబర్ నెలకు విడుదల తేదీని ఫిక్స్ చేసినట్టు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం స్క్రిప్ట్ ఫైనలైజేషన్, క్యాస్టింగ్, వీఎఫ్ఎక్స్ ప్లానింగ్ వంటి పనులు కొనసాగుతున్నాయి. జూన్ మధ్య నుంచి రెగ్యులర్ షూట్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. భారీ బడ్జెట్, హాలీవుడ్ టెక్నీషియన్లతో, వరల్డ్ క్లాస్ విజువల్స్‌తో ఈ సినిమాను రూపొందించేం దుకు మేకర్స్ కసరత్తు చేస్తున్నారు. ఈ సినిమాలో బన్నీకి సరసన బాలీవుడ్ నుంచి ఇద్దరు హీరోయిన్లను ఎంపిక చేసే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది. ఒకవైపు ప్రియాంక చోప్రా పేరు వినిపిస్తుండగా, మరోవైపు జాన్వీ కపూర్‌ను కూడా సంప్రదించారని సమాచారం. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. కథా నేపథ్యం మాఫియా అండ్ సైన్స్ ఫిక్షన్ ఎమోషన్లతో ఉంటుందని టాక్. ఇక అట్లీ ఇప్పటికే సినిమాకు సంబంధించిన కొన్ని యాక్షన్ బ్లూ ప్రింట్లు కూడా సిద్ధం చేసినట్టుగా తెలుస్తోంది. బన్నీ గత సినిమాలకు భిన్నంగా ఇందులో కొత్త షేడ్స్‌తో కనిపించబోతున్నాడని సమాచారం. సాంకేతికంగా ఇది పుష్ప 2 కంటే భారీ స్థాయిలో ఉంటుందని టాక్. అట్లీ గత చిత్రాల్లో ఉన్న స్టైల్, ఎమోషన్ మిక్స్ ఈ సినిమాకు హైలైట్ కానుంది. మొత్తం మీద ఈ ప్రాజెక్ట్‌పై బజ్ అంతా ప్రస్తుతం "2026 డిసెంబర్" రిలీజ్ డేట్‌పైనే ఫోకస్ అవుతోంది.

## ఓటీటీలోనూ ఆకట్టుకుంటోన్న 'నేను-కీర్తన'

చిమటా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'నేను-కీర్తన'. చిమటా జ్యోతిర్మయి (యు.ఎస్.ఏ) సమర్పణలో, చిమటా లక్ష్మీ కుమారి నిర్మించారు. గత ఏడాది ఆగస్టు 30న థియేట ర్లలో విడుదలైన ఈ చిత్రానికి మంచి ఆదరణ దక్కింది. ఇప్పుడు ఈ చిత్రం ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఏప్రిల్ 16 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. 99 రూపాయల రెంట్‌తో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ వస్తోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ వ్యూస్ రాబట్టుకుంది. లవ్, సెంటిమెంట్, యాక్షన్, రొమాన్స్ ,కామెడీ, హర్రర్ తో పాటు అన్ని ఎలిమెంట్స్‌తో మల్టీ జానర్ మూవీగా చిమటా రమేష్ బాబు (సి.హెచ్.ఆర్) ఈ చిత్రాన్ని రూపొందించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్ కావడంతో ఈ చిత్రానికి ప్రేక్షకులు కనెక్ట్ అవుతున్నారు. జానీ పాత్రలో రమేష్ బాబు నటించిన తీరు అందర్నీ ఆకట్టుకుంది. జానీ అన్యాయాలను ఎదురించే యువకు డిగా, అపాదలో ఉన్న వారికి సాయం చేసే వ్యక్తిగా నటించారు. అయితే ఓ విషయంలో తను శత్రువులతో పోరాడాల్సి వస్తుంది. అదే టైమ్‌లో జానీ లైఫ్‌లోకి కీర్తన వస్తుంది. ఇద్దరి మధ్య మొదలైన స్నేహం ప్రేమగా మారుతుంది. కీర్తన ప్రమాదంలో ఉన్న విషయం జానీకి తెలుస్తుంది. ఆ ప్రమాదం నుంచి కీర్తను జానీ ఎలా బయ టకు తీసుకువచ్చాడనేది చాలా ఆసక్తికరంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. కుల్లు మనాలిలో చిత్రీకరించిన పాత్రలు , యాక్షన్ ఎపిసోడ్స్ హైలైట్ గా ఉన్నాయి. ఊహించని మలుపులతో కథను హర్రర్ వైపుకు తీసుకెళ్ళాడు దర్శకుడు.



## ఏప్రిల్ 25న తెలుగు రాష్ట్రాలలో 'జింఖానా'

మలయాళం బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'అలప్పుజ జిం ఖానా' ఇప్పుడు తెలుగులో కూడా సంచలనం సృష్టించడానికి సిద్ధంగా ఉంది. ఈ స్పోర్ట్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఏప్రిల్ 25, 2025న రెండు తెలుగు రాష్ట్రాల థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. నజ్లెన్ ప్రధాన పాత్రలో ప్రముఖ దర్శకుడు ఖలీద్ రహ్మాన్ దర్శకత్వంలో వైబ్స్, ఫైట్స్, ఫన్ బ్లెండ్ తో ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద సూపర్ హిట్ అయ్యింది. లుక్మాన్ అవరన్, గణపతి, బేబీ జీన్, సందీప్ ప్రదీప్, ఫ్రాంకో ఫ్రాన్సిస్, శివ హరిహరన్ ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషించారు. ప్లాన్ బి మోషన్ పిక్చర్స్ , రీలిస్టిక్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి విష్ణు విజయ్ మ్యూజిక్ అందించారు, జిమ్మి ఖలీద్ డీవోపీగా పని చేశారు. నిషాద్ యూసుఫ్ ఎడిటర్.



# సైడ్ అయ్యే సమస్యే లేదు



రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం మారుతి దర్శకత్వంలో రాజాసాబ్ సినిమా చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాతో పాటు సమాంతరంగా హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాను రూపొందిస్తున్నారు. ఫౌజీ సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుందని తెలుస్తోంది. ఈ సమ్మర్‌లో రాజాసాబ్ విడుదల కావాల్సి ఉన్నా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తోంది. రాజాసాబ్ ఆలస్యం అయితే ఫౌజీ సినిమా ముందు వచ్చే అవకాశాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల్లో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ రెండు సినిమాల్లో ఏది ముందు ఏది తర్వాత అనే విషయం పక్కన పెడితే ఈ రెండు సినిమాల తర్వాత స్పిరిట్ సినిమాను ప్రభాస్ చేయబోతున్నాడు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాల తర్వాత సందీప్ రెడ్డి వంగ చేస్తున్న సినిమా 'స్పిరిట్'. దాంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. స్పిరిట్ సినిమాను ఈ సమ్మర్ నుంచి మొదలు పెట్టాల్సి ఉంది. కానీ కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతుంది. గత ఏడాది నుంచి ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్న సందీప్ రెడ్డి వంగ ప్రస్తుతం లొకేషన్స్ వేటలో ఉన్నాడనే వార్తలు వచ్చాయి. ఒక వైపు సినిమాకు సంబంధించిన వర్క్ చకచకా జరుగుతూ ఉంటే సోషల్ మీడియాలో మాత్రం స్పిరిట్ సినిమాను పక్కకు పెట్టారు. ఆ సినిమాను మళ్లీ ఎప్పుడైనా చేయాలని నిర్ణయించుకున్నారని, సందీప్ రెడ్డి వంగ మరో హీరోతో సినిమాకు రెడీ అవుతూ ఉండగా, ప్రభాస్ తదుపరి సినిమాను ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో చేయబోతున్నాడనే వార్తలు వచ్చాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కాంబోలో సినిమా సైడ్ అయిందనే వార్తలు వస్తున్న నేపథ్యంలో యూనిట్ సభ్యులు ఆఫ్ ది రికార్డ్ క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం లొకేషన్స్ ఎంపిక జరుగుతుందని, షూటింగ్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. సినిమా షూటింగ్ ప్రారంభంకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంది. కానీ కచ్చితంగా సినిమాను ఆలస్యంగా అయినా మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయని ప్రకటించారు. స్పిరిట్ సినిమాలో ప్రభాస్‌ను రెండు విభిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రలో చూడబోతున్నామనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ప్రభాస్ చేసిన సినిమాలతో పోల్చితే స్పిరిట్ సినిమా హింస ఎక్కువ ఉంటుందని తెలుస్తోంది. యానిమల్ సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌లో భారీ వసూళ్లు సొంతం చేసుకున్న సందీప్ రెడ్డి వంగ సినిమా అనగానే అన్ని భాషల్లోనూ అంచనాలు భారీగా పెరిగాయి. ప్రభాస్, సందీప్ కాంబో మూవీ అంటే అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా ఉంటుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. అందుకే ఈ సినిమాను ఎట్టి పరిస్థితుల్లో సైడ్ చేసే అవకాశం లేదు. ముందు ముందు కాస్త ఆలస్యం అయినా సినిమాను పట్టాలెక్కించి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## నిర్మాతలకు మైనస్.. హీరోలకు ప్లస్..

కార్పొరేట్ బల్క్ బుకింగ్స్.. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో కొంత కాలంగా ఈ ట్రెండ్ కొనసాగుతూనే ఉంది. పెద్ద బడ్జెట్ చిత్రాల నుంచి చిన్న సినిమాల వరకు అది చాలా కామన్ అయిపోయింది. ఒక సంప్రదాయంగా అలా ముందుకెళ్తోంది. దాని వెనుక కారణాలు ఎలా ఉన్నా.. బల్క్ బుకింగ్స్ మాత్రం అన్ని సినిమాల విషయంలో కనబడుతూనే ఉంది. బల్క్ బుకింగ్స్ ద్వారా హౌస్ ఫుల్ బోర్డులు కనిపిస్తాయి. నంబర్స్‌లో కొత్త రికార్డులు క్రియేట్ అవుతాయి. దీంతో ఆడియన్స్ అట్రాక్ట్ అవుతారని అంతా అనుకుంటారు. అదే సమయంలో కార్పొరేట్ బుకింగ్స్ వెనుక ఉన్న మరో ముఖ్య కారణం ఏంటంటే.. ఓటీటీ ప్లాట్ ఫారమ్స్ ను ఆకట్టుకోవడమట. అందుకే మేకర్స్ అలా చేస్తున్నారట. నిజానికి ఓటీటీల రూట్ చాలా మారిందనే చెప్పాలి. ఇప్పుడు సినిమాలను కొనుగోలు చేసినప్పుడు చాలా షరతులు పెడుతున్నాయి. విడుదలకు ముందు ఒప్పందం ఖరారు చేసుకున్నా.. థియేటర్ల సినిమా ఆడియన్స్ ను ఆకట్టుకుంటేనే పూర్తి స్థాయిలో చెల్లింపులు జరుపుతున్నాయి. లేకుంటే డీల్ కుదుర్చుకున్న మొత్తంలో కోత విధిస్తున్నాయని టాక్. కాబట్టి ఓటీటీలను సాధ్యమైనంత వరకు మెప్పించేందుకు మేకర్స్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ముందు సాలిడ్ డీల్ కుదిరేలా చూసేందుకు.. బల్క్ బుకింగ్స్ ను ఆశ్రయిస్తున్నారు. సాధ్యమైన చోటల్లా అలా చేస్తున్నారట. అదే సమయంలో పెద్ద సినిమాల విషయానికొస్తే.. భారం మరింత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. భారీ బడ్జెట్ తో రూపొందే సినిమాల ఓటీటీ హక్కులు రూ.100 కోట్లకు అమ్ముడైతే గానే మేకర్స్ కాస్త సేఫ్ అవ్వరు. దీంతో నిర్మాతలు కార్పొరేట్ బుకింగ్ ల ద్వారా బాక్సాఫీస్ వద్ద నంబర్ చూపించడానికి కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్నారని చెప్పాలి. అదే సమయంలో నిర్మాతలపై ఆర్థిక భారం తడిసి మోపడమవుతుందట. అయితే బల్క్ బుకింగ్స్ ద్వారా హీరో హీరోయిన్లు బాగా లాభపడుతున్నట్లు తెలుస్తోంది. బాక్సాఫీస్ వద్ద సాలిడ్ నంబర్స్ నమోదు అవుతుంటే వారి మార్కెట్ బాగా పెరుగుతోంది. దీంతో వారి అప్ కమింగ్ చిత్రాల విషయంలో సహాయపడుతోందనే చెప్పాలి. మొత్తానికి బల్క్ బుకింగ్స్ ద్వారా హీరో హీరోయిన్లు ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు. మేకర్స్ భారీ ఆర్థిక భారంతో సతమతమవుతున్నారు.




## 'సౌత్ లో గుడి కట్టాలి'



బాలీవుడ్ బ్యూటీ ఊర్వశి రౌతేలా ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తూనే ఉంటుందన్న విషయం తెలిసిందే. సోషల్ మీడియాలో పోస్టులతో, ఇంటర్వ్యూల్లో కామెంట్స్ తో ట్రెండింగ్ లో ఉంటుంది అమ్మడు. ఇప్పుడు మరోసారి తన వ్యాఖ్యలతో నెట్టింట హాట్ టాపిక్ గా నిలిచింది. అసలేం జరిగింది.. ఊర్వశి రౌతేలా ఏమందంటే.. తాజాగా ఊర్వశి ఓ ఇంగ్లీష్ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఆ సమయంలో తన పేరుతో ఉత్తరాఖండ్‌లో ఒక గుడి ఉందని తెలిపింది అమ్మడు. "ఉత్తరాఖండ్ స్టేట్ లో నా పేరుతో టెంపుల్ ఉంది. మీరు ఎవరైనా బద్రీనాథ్ టెంపుల్ కు వెళ్లినప్పుడు, సరిగ్గా దాని పక్కనే అది మీకు కనిపిస్తుంది. ఈసారి నా గుడి కూడా సందర్శించండి" అని తెలిపింది. "ఢిల్లీ యూనివర్సిటీలో నా ఫోటోకు పూలమాల వేసి దండమామాయి ని అంతా పిలుస్తారు. ఆ విషయం తెలిసి నేను షాకయ్యాను. వార్తలు కూడా వచ్చాయి. కావాలంటే చదివి తెలుసుకోవచ్చు. అయితే నాకు సౌత్ లో మంచి అభిమానులు ఉన్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తో యాక్ట్ చేశాను" అంటూ గుర్తు చేసుకుంది. అందుకే సౌత్ లో కూడా తనకు గుడి కట్టాలని ఆశిస్తున్నట్లు తెలిపింది ఊర్వశి. అదే సమయంలో మరి మీ గుడికి వచ్చిన వారు మీ ఆశీర్వాదం తీసుకుంటారా? అని యాంకర్ అడగ్గా.. ఆమె ఆసక్తికరం సమాధానం ఇచ్చింది. అది ఆలయమని, అన్ని గుడుల్లో ఏమేమి జరుగుతాయో అక్కడ కూడా అవే జరుగుతాయని చెప్పడం గమనార్హం. మొత్తానికి ఇప్పుడు ఊర్వశి కామెంట్స్ ఫుల్ వైరల్ గా మారాయి. ఆమె ఇంటర్వ్యూ వీడియో కూడా సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. దీంతో నెటిజన్లు ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. ఊర్వశి మేడమ్.. ఇదేం వింత కోరిక అని అడుగుతు న్నారు. ఆమె ఏదో భ్రమలో ఉందేమో అని అంటున్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. సింగ్ సాబ్ ది గ్రేట్ మూవీతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి వచ్చింది ఊర్వశి రౌతేలా. తన అందచందాలతో మెప్పించిన అమ్మడు.. తెలుగులో కూడా సందడి చేసింది. రీసెంట్‌గా బాలయ్య డాకు మహారాజ్ మూవీలో దబిడి దిబిడి సాంగ్ తో అలరించిందనే చెప్పాలి. అంతకుముందు వాల్తేరు వీరయ్య, ఏజెంట్, బ్రో, స్కంద వంటి పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ లో మెరిసింది. ఇప్పుడు టెంపుల్ కావాలనే వింత కోరికతో వార్తల్లో నిలిచింది.

## త్రివిక్రమ్ ఓపిక పట్టాల్సిందే?



గుంటూరు కారం వచ్చి ఏడాదిన్నర కావొస్తోంది. ఇక తర్వాతి ప్రాజెక్ట్‌పై త్రివిక్రమ్ శ్రీనివాస్ తీసుకోబోయే నిర్ణయం గురించి సోషల్ మీడియాలో బాగా చర్చ నడుస్తోంది. అల్లు అర్జున్‌తో చేయాల్సిన సినిమాకు కాస్త బ్రేక్ పడడంతో, గ్యాప్‌లో వెంకటేష్‌తో ఓ చేయబోతున్నారన్న కథనాలు వైరల్ అయ్యాయి. అయితే అందులో ఎంతవరకు నిజముందో ఇప్పుడు తేలిపోయింది. అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో చేయబోయే పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కే ప్రాధాన్యత ఇచ్చిన నేపథ్యంలో త్రివిక్రమ్ సినిమా మరోసారి వాయిదా పడింది. దీని వల్ల త్రివిక్రమ్ చేతిలో ఓ గ్యాప్ ఏర్పడింది. దాంతో ఈ లోపు ఓ చిన్న సినిమా చేస్తారన్న ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా వెంకటేష్‌తో ఆయన ఓ సింపుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ప్లాన్ చేస్తున్నారని వార్తలు వినిపించాయి. వెంకటే ష్‌తో త్రివిక్రమ్ గతంలో 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ సినిమాలకు రచయితగా పని చేశారు. అప్పట్లో దర్శకుడిగా మారిన తర్వాత కూడా వెంకీతో కలిసి సినిమా చేయాలన్న త్రివిక్రమ్ ప్రయ త్నాలు ఫలించలేదు. ఈసారి అయితే పక్కా ప్రాజెక్ట్ సెటవుతుందేమో అని అభిమానులు ఆశించారు. కానీ తాజా సమాచారం ప్రకారం, త్రివిక్రమ్ ఈ గ్యాప్‌లో ఎలాంటి సినిమాకు కమిట్ కాలేదట. త్రివిక్రమ్, రామ్‌ల మధ్య ఓ యూత్ ఫుల్ మూవీ ఒకటి చర్చల్లో ఉందని కొంతమంది చెబుతున్నారు. అయితే ఇవన్నీ పూర్తిగా ఊహాగానాలేనని త్రివిక్రమ్ టీం క్లారిటీ ఇచ్చింది. త్రివిక్రమ్ ప్రస్తుతం అల్లు అర్జున్ కోసం స్క్రిప్ట్ ఫైనల్ చేయడంపైనే ఫోకస్ పెడుతున్నారని తెలుస్తోంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044